
# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 09, మార్చి 2024 | 16 పేజీలు





-శివనామస్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు

# హర హర మహాదేవ... శంభో శంకర



- ఓరుగల్లులో కిటకిటలాడిన ఆలయాలు
- ఆలయాలకు వీవీపీల తాకిడి
- కాళేశ్వరంకు పోటెత్తిన భక్తజనం
- జిల్లాలో వైభవంగా మహా శివరాత్రి వేడుకలు
- పరమశివుడికి భక్తుల నీరాజనం..
- స్వామివారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు
- కన్నుల పండువగా శివపార్వతుల కళ్యాణమహోత్సవం

*ప్రభాతవార్త ప్రతినిది, హన్మకొండ :*
మహాశివరాత్రి పర్మదినం పురస్కరించుకొని ఓరుగల్లు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శైవక్షేత్రాలకు పోటెత్తారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఓరుగల్లు నగరంలోని వేయి స్థంబాల ఆలయంతో పాటు నగరంలో ఉన్న శివాలయాలకు భక్తులు పోటెత్తారు భక్తి శ్రద్దలతో హరహర మహాదేవ శంబో శంకర అంటూ, ఓం నమ:శివాయా అనే నామస్మరణతో ఆదిదేవుడైన బోలాశంకరుడు రుద్రేశ్వరుడికి పంచామృతాలతో తెల్లవారు



వివరాలు 9 లో..



- చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలో ఎన్డీఎస్ఏ బృందం పరిశీలన
- అన్నారంలో బుంగలు ఏర్పడ్డ ప్రాంతాన్ని పరిశీలించన కమిటీ
- నిపుణుల సూచనల మేరకు భవిష్యత్తు కార్యచరణ

2 లో..

## డ్యాం సేఫ్టీ అధికారుల నివేదిక ఆదారంగా... ప్రభుత్వం చర్యలు

- రైతుల ప్రయోజనాల కోసం దేనికైన వెనుకాడం : రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*
గత ప్రభుత్వం లక్షకోట్లు వెచ్చించి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయి పనికిరాకుండా పోవటంతో కేంద్ర ప్రభుత్వం డ్యాం సేఫ్టీ అధికారుల బృందాన్ని పంపించి విచారణ జరిపిస్తుందని వారు ఇచ్చిన నివేదిక ఆదారంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. శుక్రవారం మంథనిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత ్వం రైతుల ప్రయోజనాల కోసం దేనికైన వెనుకాడబోదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మేడిగడ్డ విషయంలో కచ్చితంగా ఉన్నారన్నారు. ఆనాడు నిపుణుల సూచనలను పరిగణంలోకి తీసుకోకుండా ప్రభుత్వ పెద్దలు ఇష్టారీతిలో డ్యాంను నిర్మించటం మూలంగానే నేడు ఇంతపెద్ద నష్టం ఏర్పడిందన్నారు. వారి ఆనాలోచిత నిర్ణయాలతోనే నేడు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్యాం సేఫ్టీ అధికారులు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత ప్రభుత్వం ఇచే ్చ నివేదిక కీలకంగా ఉంటుందని వారు ఇచ్చిన నివేదిక ఆధారంగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఎవరు ఏం పనిచేయాలో వారు అదే పనులు చేయాలని ఇంజనీరింగ్ పనులను ప్రజాప్రతినిధులు నిర్వహిస్తే మేడిగడ్డ లాంటి ఫలితాలు వస్తాయన్నారు. డ్యాం సేఫ్టీ అధికారుల సూచనల మేరకు ఏవిధంగా మరమ్మత్తులు చేయాలో రైతులకు ఏవిధంగా సాగునీరు అందించాలనే సంకల్పంతో తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.





## మాజీ ఎంపి... ప్రొ.సీతారాంనాయక్ ఇంటికి కేంద్రమంత్రి

16పేజీలో



*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*
ఓరుగల్లు పర్యటనకు వచ్చిన కేంద్ర పర్యాటక సాంస్కృతిక..

- బిజెపిలోకి రావాలని సాదరంగా ఆహ్వానించిన మంత్రి కిషన్‌రెడ్డి
- సానుకూలంగా స్పందించిన సీతారాంనాయక్
- పార్టీలో చేరడం లాంచనమే....?

# హర హర..మహదేవ శంభో శంకర

మొదటి పేజి తరువాయి :

**-కాళేశ్వరంకు పోటెత్తిన భక్తజనం**
**-జిల్లాలో వైభవంగా మహ శివరాత్రి వేడుకలు**
**-పరమశివుడికి భక్తుల నీరాజనం..**
**-తెల్లవారుజాము నుంచే ఆలయాల్లో రద్దీ..**
**-స్వామివారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు**
**-కన్నుల పండువగా శివపార్వతుల కళ్యాణమహోత్సవం**

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మహాశివరాత్రి వేడుకలు శుక్రవారం కన్నులపండువగా జరిగాయి. జిల్లాలోని కాళేశ్వరం, కోటగుళ్లు, నైనగుళ్లతో పాటు ఆయా శివాలయాల్లో హరహర మహదేవ శంభో శంకర..ఓం నమ: శివాయ: శివానామస్మరణలతో శివాలయాలు మార్మోగాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహదేవపూర్ మండలంలో దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ కాళేశ్వర–ముక్తీశ్వర స్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. తెలంగాణతో పాటు మహరాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల నుండి భారీగా భక్తులు తరలివచ్చారు. త్రివేణి సంగమ గోదావరి నది పుష్కరఘాట్ వద్ద పుణ్యస్నానాలు ఆచరించి గోదావరి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అత్యంత భక్తిశ్రద్ధలతో ముక్తీశ్వర స్వామి, శుభానంద అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించు కున్నారు. త్రివేణి సంగమం వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కల్గకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. కాళేశ్వర–ముక్తీశ్వర ఆలయంలో భక్తుల తాకిడి పెరుగడంతో ప్రత్యేక కూలైన్‌ల ద్వారా దర్శనం కల్పిం చారు. దేవాదాయ







శాఖ ఆధ్వర్యంలో సాయంత్రం 4:30నిమిషాలకు శివ పార్వతుల కళ్యాణమహోత్సవం కన్నుల పండువగ జరిగింది. ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. కాగా ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు, మహరాష్ట్ర పోలీసు అధికారులు, ప్రము ఖులు స్వామివారిని దర్శించుకున్నారు. కాగా సాయంత్రం స్వామి వారికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పట్టు వస్త్రాలు, తలంబ్రాలను సమర్పించారు. అనంతరం ముక్తీశ్వర–శుభానందల కళ్యాణ వేడుకలో మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. కళ్యాణ వేడుక కన్నుల పండువగా అంగరంగ వైభవంగా జరిగింది.

**-గణపేశ్వరాలయంలో ఘనంగా మహాశివర్త్రారి వేడుకలు**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలకేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం గణపేశ్వరాలయం కోటగుళ్లలో మహాశివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆలయ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కోటగుళ్లను వీద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. ఉదయం నుండి భక్తులు, ప్రముఖులు స్వామివారిని దర్శించుకొని అభిషేకాలు, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. జాగరణ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయగా భారీగా భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కల్గకుండా ఆలయ పరిరక్షణ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది. వేదమంత్రోశ్చరణల మధ్య శివకళ్యాణం వైభవోపేతంగా నిర్వహించారు.

**-తులతూగిన శివసత్తుల పూనకాలు..**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కాళేశ్వరంలోని త్రివేణి సంగమ గోదావరి నది వద్ద శివసత్తుల పూనకాలు తులతూగాయి. నాయకపోడ్ కులస్థులు లక్ష్మీదేవర అమ్మవారిని డప్పుచప్పుళ్లతో పూజారులు తీసుకురాగా శివసత్తులు ఆనందంతో తులతూగాయి. అందరిని చల్లంగా చూడాలని భక్తులు కోరుకున్నారు. గోదావరి తీరాన ఇసుకతో సైతికలింగాలను ఏర్పాటు చేసుకొని ప్రత్యేక పూజలను నిర్వహించుకున్నారు.

**-పలు శివాలయాల్లో వేడుకలు..**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని టేకుమట్ల మండలం బూర్నపల్లి గట్టు మల్లన్న జాతర, వెలిశాల చెన్నకేశవాలయం, రాఘవరెడ్డిపేట శివాలయంలో, గణపురం బుద్ధారంలోని పర్వతవర్థిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయం, భూపాలపల్లిలోని సాంభశివ ఆలయం, కాటారం మండలం చింతకాని లోని చెన్నకేశ్వరాలయం, మహదేవపూర్‌లోని శివాలయం, అంబట్‌పల్లిలోని శివాలయం, మల్హర్‌రావు మండలంలోని పురాతన నైనగుళ్లలో, పెద్దతూండ్ల రామాలయంలో, నాచారం మల్లన్న గుట్ట, మొగుళ్లపల్లి పిడిసిల్లలోని పర్వతవర్ధిని, చిట్యాల మండలంలోని ఒడి తల రామలింగేశ్వర స్వామి ఆలయంలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కళ్యాణ మహోత్సవాలు కన్నులపండువగా వేడుకలు జరిగాయి. జిల్లాలో జరిగిన పలు శివకళ్యాణ మహోత్సవాలలో పలువురు ప్రముఖులు హాజరై పాల్గొన్నారు.

## శివాలయాలను సందర్శించిన మంత్రి పొన్నం, మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్

**-ఆరు గ్యారెంటీలు త్వరగా అందాలని దేవుని కోరుకున్న: మంత్రి పొన్నం**

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



మహాశివరాత్రి పర్వదిన శివాలయాలను మంత్రి పొన్నం మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి సంయుక్తంగా సందర్శించారు. శుక్రవారం మహాశివరాత్రిని పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే, ఎంసిఆర్‌సి అధ్యక్షులు అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి వంగర శివాలయం, ముత్తారం త్రికోటేశ్వరాలయం, కొత్తకొండ వీరభద్ర దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు జరిపి అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని రైతులకు పంటలు సమృద్ధిగా పండి ఆర్థికంగా పరిపుష్టి చెందాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలు ప్రజలకు త్వరగా అందేలా శివుని వేడుకున్నానని మంత్రి పొన్నం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆర్.వెంకటరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కొలుగురి రాజు, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఊస కోయిల ప్రకాష్, ఆదరి రవి, కొడకండ్ల సుదర్శన్ రెడ్డి, చిదురాల స్వరూప, మంజుల రెడ్డి, శివకుమార్ తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరికోల్‌లో ఎమ్మెల్సీ పోచంపల్లి పర్యటన

**శివాలయంలో ప్రత్యేక పూజలు,శివాజీ విగ్రహ నిర్మాణానికి శంకుస్తాపన**
**గ్రామంలో అభివృద్ధి పనులపై చర్చ**

నడికూడ,ప్రభాతవార్త





: వరంగల్ స్తానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి హన్మకొండ జిల్లా నడకూడ మండలం వరికోల్ గ్రామంలో పర్యటించారు. మహాశివరాత్రి సందర్భంగా ఆయన పర్యటనలో భాగంగా గ్రామంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఆరెకులస్తులకు శివాజి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజలో పాల్గొన్నారు. గ్రామంలోని ముఖ్య కార్యకర్తల సమావేశంలో గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై చర్చించి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భాంగంగా అందరూ ఐకమత్యంతో ఉండాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల వైస్ ఎంపిపి చందా కుమార స్వామి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అద్యక్షులు డైగ రాజు, నాయకులు శివారెడ్డి, భుజం గరావు, పోశాల అశోక్, సమ్మయ్య, సుదర్శన్ తది తరులు పాల్గొన్నారు.

# డ్యాం సేఫ్టీ అధికారుల నివేదిక ఆధారంగా ప్రభుత్వం చర్యలు

మొదటి పేజి తరువాయి :







ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మండల ప్రచారకన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్, కౌన్సిలర్లు పెండ్రు రమ సురేష్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావు, నక్క నాగేంద్ర శంకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరంభట్ల సంతోషిణిని, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రసిడెంట్ బూడిద శంకర్, ఎంపిపిలు ఆరెల్లి దేవక్క, కొండ శంకర్, కాంగ్రెస్ నాయకులు పోలు శివ, రాంరాజశేఖర్, కుడుదుల వెంకన్న, శశిభూషణ్‌కాచే, పర్శవేన మోహన్‌యాదవ్, లైశెట్టి రజిత రాజు, కూర కోటేష్, మద్దెల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి

<u>*తొర్రూరు,మార్చి 08,ప్రభాతవార్త*</u>

మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎల్ చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం మండలంలోని పత్తేపురం గ్రామంలో సాయి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గెర్రెల పెంపకం పట్ల మహిళలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ మహిళలు వ్యవసాయ రంగంతో పాటు దాని అనుబంధ రంగాలైనటువంటి గొర్రెలు, గెదెలు పెంపకాల ద్వార మహిళలు ఆర్థికంగా ఎదగాలని సూచించారు. నాబార్డ్ ద్వార అనేక శిక్షణ కార్య క్రమాలు నిర్వహిస్తునట్లు తెలిపారు. మండలంలో కంటయపాలెం, మాటేడు, మడిపల్లి, పత్తేపురం గ్రామాల్లో ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం పత్తేపురం ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ మహిళలకు బ్యాంక్ ద్వార ఇచ్చే రుణాలను ఉపయోగించుకొని సకాలంలో తిరిగి చెల్లించి




ఆర్థికంగా వ్యాపార రంగంలో రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఈఓ వెంకన్న, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లి స్మారకార్థం తనయుడి సేవ

### గంగిశెట్టి సరస్వతి స్మారకార్థం 12 ఏళ్లుగా
### శివరాత్రికి రామప్పలో ఉచిత మినరల్ వాటర్
### మేడారం లో లక్షలాది మందికి ఉచిత వాటర్
### లయన్స్ క్లబ్ వేదికగా పలు సామాజిక కార్యక్రమాలు

<u>*వెంకటాపూర్, మార్చి 8, ప్రభాతవార్త :*</u>

తన తల్లి స్మారకార్థం ఓ తనయు ప్రజలకు సేవలందిస్తూ సామాజిక సేవలో ముందుకు పోతున్నాడు. ఇందుకోసం లయన్స్ క్లబ్‌ను వేదికగా చేసుకొని పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. వివరాలలోకి వెళితే.., ములుగు పట్టణ కేంద్రానికి చెందిన గంగిశెట్టి సత్యనారాయణ సరస్వతి దంపతుల కుమారుడు గంగిశెట్టి శ్రీనివాస్ తన తల్లి సరస్వతి స్మారకార్థం గంగిశెట్టి సత్యనారాయణ ఐరన్, సిమెంట్ మర్చంట్ వారి సహకారంతో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. తన మాతృమూర్తి గంగిశెట్టి సరస్వతి 6వ తారీఖు 9 వ నెల 2010 అనారోగ్యంతో చనిపోయారు. అప్పటి నుండి తన కుమారుడు గంగిశెట్టి శ్రీనివాస్, భర్త గంగిశెట్టి సత్యనారాయణలు నాటి నుండి నేటి వరకు పలు సామాజిక కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన రామప్ప దేవాయలం వద్ద ప్రతి సంవత్సరం మహా శివరాత్రి సందర్భంగా 12 ఏళ్లుగా ఉచితంగా భక్తులకు మినరల్ పంపిణీ చేస్తున్నారు. అలాగే మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా పది సంవత్సరాల నుండి ములుగు ప్రేమ్‌నగర్ గట్టమ్మ వద్ద ఉచితంగా మినరల్ వాటర్ పంపిణీ చేస్తున్నారు, గత వద్ద 2 సంవత్సరాల నుండి మేడారం జాతర సందర్భంగా ములుగు బస్టాండ్ వద్ద వాటర్ పంపిణీ చేశారు. ఈ సంవత్సరం ములుగు జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య ప్రోద్భలంతో మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరలో వారం రోజుల పాటు లక్షలాది మంది భక్తులకు ఉచిత మినరల్ వాటర్ పంపిణీ చేశారు. తన తల్లి స్మారకార్థం గత కొన్నేళ్లుగా రామప్పకు, మేడారం భక్తులకు త్రాగునీటిని అందిస్తున్న గంగిశెట్టి శ్రీనివాస్‌కు, గంగిశెట్టి సత్యనారాయణలను అభినందించడంతో పాటు పలువురు కృతజ్ఞతలు తెలిపారు. మాతృమూర్తిని మరువ లేను...

కుమారుడు గంగిశెట్టి శ్రీనివాస్... మాతృత్వానికి మారుపేరుగా నిలిచిన తన తల్లి గంగిశెట్టి సరస్వతిని జీవితాంతం మరువలేనని ఆమె కుమారుడు గంగిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. తన తల్లి మరణించిన ఆమె మా మనస్సులో చిరస్థాయిగా నిలిచి ఉందని ఆయన పేర్కొన్నారు. తల్లి స్మారకార్థం ఆమె పేరున పలు సామాజిక కార్యక్రమాలు చేపట్టేందుకు లయన్స్ క్లబ్ వారి సహకారం తీసుకోవడం జరిగిందని అన్నారు. ఇటీవల జరిగిన మేడారం జాతరలో వారం రోజుల పాటు భక్తులకు ఉచితంగా త్రాగునీరును అందించడం ఎంతో తృప్తినిచ్చిందని తెలిపారు. రానున్న రోజుల్లో మరెన్నో సామాజిక



కార్యక్రమాలు చేపడతామని ఆయన వివరించారు.

<u>*గంగిశెట్టి శ్రీనివాస్ సేవలు అభినందనీయం...*</u>

కలాం ఫౌండేష్ అధ్యక్షులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్

కలాం ఫౌండేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పెండ్యాల సలేంద్రం

గత పన్నెండేళ్లుగా రామప్ప, మేడారం భక్తులకు ఉచితంగా రక్షిత త్రాగునీటిని అందిస్తున్న గంగిశెట్టి శ్రీనివాస్, గంగిశెట్టి సత్యనారాయణలు అభినందనీయులని కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెండ్యాల సలేంద్రం తెలిపారు. తల్లి స్మారకార్థం పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహించడంతో పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని వారు పేర్కొన్నారు.

## మంత్రి సీతక్కకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన పల్లె జయపాల్ రెడ్డి

### సీతక్క స్ఫూర్తితో మహిళలు ఉన్నతంగా ఎదగాలని సూచన

<u>*ములుగు, మార్చి 8, ప్రభాతవార్త :*</u>

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖా మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) ను కాంగ్రేస్ పార్టీ ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె జయపాల్ రెడ్డి శాలువా కప్పి పూలబొకే అందజేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంలో తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు ప్రసాదంను తినిపించడం జరిగింది. ఈ సందర్భంగా జయపాల్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేస్తున్న మంత్రి సీతక్క నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని తిరుపతి వెంకటేశ్వర్లను ప్రార్థించినట్లు తెలిపారు. తన జీవితంలో ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని అంచెలంచెలుగా ఎదిగిన సీతక్క జీవితం మహిళా లోకానికి స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు. కరోనా సమయంలో ములుగు ప్రాంతంలోని నిరుపేద గిరిజనులతో పలు సామాజిక వర్గాలకు చెందిన ప్రజలకు బట్టలు, దుప్పట్లు, బియ్యంతో పాటు నిత్యావసర వస్తువులు అందజేసి పలువురిని ఆదుకుందని



పేర్కొన్నారు. ప్రస్తుతం ములుగు నియోజకవర్గం అభివృద్ధితో పాటు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న సీతక్క యువతులు, విద్యార్థినీలు స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని పల్లె జయపాల్ రెడ్డి తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## శివాలయాల్లో ఎమ్మెల్యే పూజలు

<u>*కేసముద్రం, మార్చి 8, ప్రభాతవార్త*</u>



మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని కాట్రపల్లి, ధనసరి గ్రామాల్లో ఉన్న పురాతన శివాలయాలను మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ పూజారులు పూర్ణకుంభ స్వాగతం పలకగా ఆయన శివపార్వతులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, భక్తులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

<u>*కేసముద్రం, మార్చి 8, ప్రభాతవార్త*</u>

మండలంలోని కల్వల గ్రామంలో ఇటీవల మృతి చెందిన బిజెపి నాయకుడి తండ్రి లక్ష్మయ్య, నిరుపేద కుటుంబానికి చెందిన చుక్క ఎల్లయ్యలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలను సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ మండల నాయకుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబాలకు బియ్యం అందజేసారు. ఈ కార్యక్రమంలో గండి శ్రీనివాస్‌గౌడ్, సామల నర్సయ్య, ప్రవీణ్, వైస్‌ఎంపిపి అనంతరాములు, మోడెం వెంకటేశ్వర్లు, రవిగౌడ్, శ్రీనివాస్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్టుపై నుండి పడి మృతి

<u>*కేసముద్రం, మార్చి 8, ప్రభాతవార్త*</u>



చింతకాయ తెప్పేందుకు చెట్టు ఎక్కిన వ్యక్తి ప్రమాదవశాత్తు ఆ చెట్టుపై నుండి పడి మృతి చెందిన సంఘటన మండలంలోని కలవల గ్రామంలో శుక్రవారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన రహీ ముద్దీన్ తన ఇంటి ఆవరణలో ఉన్న చింతచెట్టు ఎక్కి చింతకాయలు తెంపే ప్రయత్నంలో ప్రమాదవశాత్తు ఆ చెట్టుపై నుండి పడి తీవ్రంగా గాయం డ్డాడని గ్రామస్తులు తెలిపారు. వెంటనే అతడిని చికిత్స కోసం మహబూబాబాద్ తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుడికి భార్య సలీమా, ముగ్గురు కుమారులు ఉన్నారు. కాగా ఈ సంఘటనపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

<u>*చిన్నగూడురు, మార్చి 8, ప్రభాతవార్త*</u>

మండల కేంద్రంలోని డబుల్‌బెడ్ రూం కాలనీలె సిసిరోడ్డు పనులను స్దానిక వైస్ ఎంపిపి పిల్లి వీరన్న శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...స్దానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్, ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ సహాకారంతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావుల రంగారెడ్డి, దొంగరి నర్సయ్య, గంగరబోయిన శ్రీను, గంగాధరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.






కాటారం

కాళేశ్వరం

మల్హర్‌రావు

మహముత్తారం

# కళ్యాణం..కమనీయం...

**-కోటగుళ్లలో అంగరంగా వైభవంగా శివపార్వతుల కళ్యాణం**

**-భక్తులతో కిక్కిరిసిన గణపేశ్వరాలయం కోటగుళ్లు**

**-పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు భారీ ఏర్పాట్లు**

**-ఉదయం వరకు కొనసాగిన సాంస్కృతిక కార్యక్రమాలు**

**-ముఖ్య అతిధిగా హజరైన ఎమ్మెల్యే గండ్ర దంపతులు**



*గణపురం, మార్చి 8, ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో మహశివరాత్రి పర్వదిన సందర్భంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయంలో ఉదయం గణపతి పూజతో ప్రారంభించి స్వామివారికి పంచామృతాలతో నిత్యాభిషేకాలను నిర్వహించారు. ఆలయానికి భక్తులు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి అభిషేకాలను నిర్వహించగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం 6గంటలకు గణపేశ్వర స్వామికి వివిధ రకాల పుష్పాలు, గజమాలతో ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. సాయంత్రం ఏడుగంటలకు పార్వతుల కళ్యణాన్ని అర్చకులు నిర్వహించగా ఆలయ ధర్మకర్తలు అట్లూరి వెంకటలక్ష్మీ నరసింహరావు పావన రాజ్యలక్ష్మీ ఆధ్వర్యంలో శివ కళ్యాణాన్ని ప్రారంభించారు. కళ్యాణం అనంతరం రాత్రి 12గంటలకు లింగోద్భవ సమయంలో స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివరాత్రి మహ జాగరణ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున సంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ముఖ్య అతిధులుగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పద్మ దంపతులు, పరకాల లలిత నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ లలితాదేవి రాజేశ్వరప్రసాద్, భూపాలపల్లి జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు, భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ లక్ష్మీ, పెద్దపల్లి ధర్మారం తాసీల్దార్ అంబటి రజిత నరేష్ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గణపురం ఎస్సై మచ్చ సాంభమూర్తి బందోబస్తు ఏర్పాటు చేశారు. శివరాత్రి జాగరణకు వచ్చే భక్తుల కోసం ఆలయ ప్రాంగణంలో పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఆలయంలో శనివారం ఉదయం స్వామికి మహ అన్నపూజ, ఆదివారం రాత్రి గ్రామంలో శివపార్వతుల కళ్యాణోత్సవ విగ్రహల గ్రామ ఊరేగింపు కార్యక్రమాన్ని పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

## నైనగుళ్లను సందర్శించిన మంత్రి శ్రీధర్‌బాబు

**-ఘనంగా శివపార్వతుల కళ్యాణం**

*మల్హార్‌రావు, మార్చి 8, ప్రభాతవార్త*



మండలంలోని కొయ్యూరు గ్రామ పంచాయతీ పరిధిలో గల మానేరుకు ఆనుకొని ఉన్న పురాతన నైనగుళ్లలో మహశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహరాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ఆలయంలో రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈసందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. కాకతీయులు నిర్మించిన పురాతన దేవాలయంలో ఒకటిగా ఉన్న రామలింగేశ్వర స్వామిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఐత కోమల-రాజిరెడ్డి, డిసిసి అధ్యక్షులు ఐత ప్రకాష్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కొండ రాజమ్మ, కొయ్యూరు మాజీ ఉపసర్పంచ్ మమత, కాంగ్రెస్ నాయకులు సవేందర్ పాల్గొన్నారు. మంత్రి పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

## బుద్ధారంలో ఘనంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం

**-పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్ దంపతులు**

*గణపురం, మార్చి 8, ప్రభాతవార్త*



మడలంలోని బుద్ధారం గ్రామంలోని శ్రీ పర్వతవర్ధిని సహిత రామలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో మహ శివరాత్రి పర్వదిన సందర్భంగా నిర్వహించిన పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పద్మ దంపతులు పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు శేషం శేషాచార్యులు పండిత బృందంచే నిర్వహించిన కళ్యాణ వేడుక కన్నులపండువగా జరిగింది. కళ్యాణ వేడుకలో బుద్ధారం గ్రామపెద్దలు, ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మండలంలో మహశివరాత్రి వేడుకలు

*చిట్యాల, మార్చి 8, ప్రభాతవార్త*



మండలంలోని పలు పురాతన శివాలయాల్లో మహశివరాత్రి వేడుకలు వైభవంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమా లను నిర్వహించారు. ఒడితల పురాతన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం, నవాబుపేట, చల్లగరిగ, జూకల్ శివాలయాల్లో భక్తులు మహశివరాత్రి కళ్యాణ మహోత్సవ వేడుకలు ఎంతో అంగరంగ వైభవంగా వేద మంత్రోత్సరణల మధ్య పూజారులు నిర్వహించారు. ఆయా శివాలయాల్లో భక్తులు బార్లు తీసి దైవ దర్శనం చేసుకున్నారు. కార్యక్రమంలో ఒడితల ఆలయ కమిటీ ఛైర్మన్ కత్తి సతీష్ గౌడ్, డైరెక్టర్‌లు రాజు, రాజేందర్, రాజబాబు, శారధ, రాజయ్య, శ్రీనివాస్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార కమిటీ నియోజకవర్గ ఇంచార్జిగా సుదర్శన్‌పటేల్

*చెన్నారావుపేట, మార్చి 8, ప్రభాతవార్త*



సమాచార హక్కు పరిరక్షణ కమిటీ వరంగల్ జిల్లా నియోజక వర్గాల ఇన్జార్జిగా కూస సుదర్శన్ పటేల్‌ను నియమిం చినట్లు జాతీయ కార్యదర్శి ఏటి ఆంజనేయులు నియామకపత్రాన్ని అందించారు. చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామంలో దొడ్డ మోహన్‌రావు ఫంక్షన్‌హాల్‌లో వరంగల్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు కాట కుమారస్వామి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జాతీయ కార్యదర్శి ఏటి ఆంజనేఉలు పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 21న జరిగే సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ అవగాహన సదస్సును విజయవంతం చేయాలని ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి ప్రజల్లోకి చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నెం వీరేందర్‌రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు సాదబోయిన రాజు, వర్దన్నపేట ఇంచార్జి మల్లెపాక నాగరాజు, చెన్నారావుపేట యూత్ మండల అధ్యక్షుడు దాసరి రాముపటేల్ తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహాల ఏర్పాటుకు డబ్బుల అందజేత

*చెన్నారావుపేట, మార్చి 8, ప్రభాతవార్త*



మండలంలోని పాపయ్యపేట గ్రామంలో కంఠమహేశ్వరస్వామి సురమాంబదేవిల విగ్రహాల ఏర్పాటుకు ఇదే గ్రామానికి చెందిన మేడి రజిని- వెంకటేశ్వర్లుగౌడ్ దంపతులు ముందుకు వచ్చారు. గ్రామంలో కాటమయ్య ఉత్సవాల ఏర్పాటు వేడుకలు చేపట్టబోతున్నారు. ఇందుకు గాను గ్రామానికి చెందిన రజిని వెంకటేశ్వర్లుగౌడ్ దంపతులు ముందుకు వచ్చి రూపాయలు 75వేలను వారి తల్లిదండ్రులైన మేడి ఉపేంద్రమ్మ-సాయిలుగౌడ్‌లు అందించారు. ఈ మేరకు గ్రామ గౌడ సంఘం బాధ్యులు సంతోషం వ్యక్తం చేసి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని ఆలయం అభివృద్ధికి ముందుకు రావాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం కుల పెద్దమనిషి మేడి ప్రభాకర్‌గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు కత్తిస్వామిగౌడ్, మాజీ అధ్యక్షులు బండి రమేష్‌గౌడ్, వేముల సుదర్శన్‌గౌడ్, బుడిగె వెంకటేశ్వర్లుగౌడ్, యాకాంబ్రంగౌడ్, చిర్ర శేఖర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## వెండి నాగభరణం బహుకరణ

*నెక్కొండ, మార్చి 8,ప్రభాతవార్త*

నెక్కొండ మండలం కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో కొలువుదీరిన శ్రీ రామలింగేశ్వర స్వామి వారికి నెక్కొండ పట్టణ ఆర్యవైశ్య సంఘం మహిళ ప్రతినిధులు వెండి నాగభరణ బహుకరించారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురష్కరించుకుని మహిళా సంఘం సభ్యులు 76వేల రూపాయల విలువైన వెండి నాగభరణం స్వామివారికి ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ఆలయ అర్చకులు బి.వి.యన్, శాస్త్రి, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు గుంటుపల్లి ప్రభాకర్, రాపాక అనిల్, కొత్తకొండ గణేష్, కొంగర హైమావతిల సమక్షంలో సమర్పించగా విశేష పంచామృత రుద్రాభిషేకం నిర్వహించిన అనంతరం పరమశివుడికి పవిత్రమైన మహాశివరాత్రి రోజున అలంకరించారు. ఆర్యవైశ్య సంఘం పరపతి సంఘం మహిళలు పొదుపు సభ్యుల ఏకాభిప్రాయంతో శివునికి నాగ పడగను చేయించడం జరిగింది. శివరాత్రి సందర్భంగా పరమశివుడికి సమర్పించిన ఈ కార్యక్రమంలో దొడ్డ తాటిపల్లి సురేఖ, అనంతుల కల్పన, అనంతుల విశాలి, గుమ్మడవెల్లి స్వరూప, మారం సునీత, దొడ్డ హైమావతి, సంధ్యారాణి, లక్ష్మీ సుధా, రాధా, ఉమారాణి, శైలజ, సావిత్రి, లావణ్య, లలిత, పార్వతి, పద్మలత, తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు

పరకాల- ప్రభాతవార్త:

పరకాల డివిజన్‌లో మహాశివరాత్రి పర్వదిన వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. శుక్రవారం మహాశివరాత్రి సందర్భంగా పట్టణంలోని శ్రీభవానీకుంకుమేశ్వరస్వామి దేవాలయం, శ్రీఉమామశేశ్వరాలయం, శివాలయం, వాసవి కన్యకాపురమేశ్వరి దేవాలయంతో పాటు ఊరూరా శివాల్లో వైభవంగా అభిషేకాలు చేయించారు. భక్తులు పట్టణంలోని శ్రీ కుంకుమేశ్వరస్వామి దేవాలయం, శ్రీ ఉమామహేశ్వర ఆలయంలో తెల్లవారు జామున మూడు గంటల నుండి సాయంత్రం వరకు స్వామివారికి ఆలయ అర్చకులు కోమాల్లపల్లి సంపత్‌కుమార్‌శర్మ, వెంకటేశ్వర్లు శర్మ, ఆధ్వర్యంలో మహారుద్రాభిషేకం చేయించారు. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారికి అభిషేకాలు చేయించారు. అభిషేకాల సందర్భంగా ఆలయాల వద్ద భక్తుల శివనామస్మరణలతో శివాలయాలు



మారుమోగాయి. స్వామివారిని దర్శించుకునేందుకు ఆలయాల వద్ద భక్తులు క్యూకట్టారు. దర్శనం కోసం గంట నుండి రెండు గంటల వరకు భక్తులు క్యూలైన్లలో వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. పలువురు భక్తులు మహాశివర్తారి పురస్కరించు కొని ఉపవాస దీక్షలతో శివాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేయించారు. రోజంతా శివాలయం వద్ద భక్తుల ఓంకార నాదం శివనామ స్మరణతో



శివాలయాలు గ్రామాలు మారుమోగ్రాయి. ఎక్కడ చూసినా భక్తిభావం ఉట్టిపడింది. పెద్దలు మహిళలు, వృద్దులే కాకుండా చిన్నారులు సైతం ఆలయాలకు తరళివచ్చి పరమ శివుడిని దర్శించుకున్నారు. ఉపవాస దీక్షలు చేపట్టారు. దర్శనం కోసం గంటల కొద్ది కాలం నిలబడిన భక్తులు ఓంకార నినాదంతో పాటు ఓం నమ: శివాయ అంటూ చేసిన శివనా మస్మరణ మారుమ్రోగింది. గ్రామ గ్రామాన శివాలయం వద్ద భక్తులు అభిషేకాలు భజనలు కొనసాగాయి. ఆయా గ్రామ గ్రామాన శివాలయం వద్ద భక్తులు అభిషేకాలు భజనలు కొనసాగాయి. ఆయా అలయాల వద్ద స్వామివారిని దర్శనం కోసం తరళిచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులకు తీర్ధ ప్రసాదాలను అందించారు.




## కుంకుమేశ్వర ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

పరకాల, మార్చి 8, ప్రభాతవార్త



మహాశివరాత్రి పురస్కరించుకొని పరకాల పట్టణంలో ప్రసిద్ధిగాంచిన శ్రీకుంకుమేశ్వర ఆలయంలో స్వామివారిని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకొని ఆలయంలో అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేధపండితులు ఆశీర్వచనం చేసి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆ పరమశివుని ఆశీస్సులతో అందరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. అదేవిధంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాప్రతినిధులు, బిఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**-ఏఈ లక్ష్మణ్ నాయక్**

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండలంలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని టీఎస్ ఎన్పీడీఎసీఎల్ ఏఈ లక్ష్మణ్‌నాయక్ తెలిపారు. ఎల్కతుర్తి దామెరలోని సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల దృష్ట్యా మండల పరిధిలో దామెర, చింతలపల్లి, ఇందిరానగర్, గోపాలపూర్, సూరారం, బావుపేట్ ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ లక్ష్మణ్ నాయక్ ఒక ప్రకటనలో వినియోగదారులకు తెలిపారు.

## హసన్ పర్తి వాకర్స్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

హసన్ పర్తి ప్రభాతవార్త:

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని 66 డివిజన్ హసన్ పర్తిలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మహిళ పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వాకర్స్ 303కి అనుబంధంగా ఉన్నటువంటి హసన్ పర్తి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం ఉదయం పెద్ద చెరువు కట్టమీద మహిళా పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుతోట రమేష్ మాట్లాడుతూ.. సమాజంలో ప్రతి చోట మహిళలకు గౌరవం లభించినప్పుడే మెరుగైన సమాజం ఏర్పడుతుందని తెలిపారు. వేగంగా మారతున్న ఆధునిక మార్పులను మహిళలు సైతం అందిపుచ్చుకోవడంలో ముందు వరుసలో ఉన్నందున సంతోషంగా ఉందని అన్నాడు. అన్ని రంగాల్లో మహిళలు తమ సత్తాను చాటుతున్న అనేక సందర్భాలను మనం నిత్యం చూస్తూనే ఉన్నామని, మహిళలు ఇంకా చైతన్యం కావలసిన ఆవశ్యకత ఉందని గుర్తు చేశాడు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు పావుశెట్టి వెంకటేశం, మారపల్లి రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, కోశాధికారి కోడెల మురళి, సభ్యులు రేబెల్లి ప్రకాష్, రామరాజు, సతీష్, వేల్పుల సంపత్, బరుపటి సంపత్, జగదీశ్వర్, దాడి సదానందం తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ అభ్యర్థులకు డ్రైవింగ్‌లో ఉచిత శిక్షణ

ప్రభాతవార్త- బాలసముద్రం:

జిల్లాలోని నిరుద్యోగ ఎస్సీ యువతీ యువకులకు టిఎస్ఆర్‌టిసి, తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ సౌజన్యంతో డ్రైవింగ్‌లో రోజుకు ఎనిమిది గంటలతో 38 పని దినాలలో ఒక బ్యాచ్‌కి 35 మంది చొప్పున 1 ఎల్ఎంవి(లైట్‌మోటర్ వెహికల్) 2.హెచ్ఎంవి(హెవీ మోటర్ వెహికల్)లలో ఉచిత డ్రైవింగ్ శిక్షణ ఇవ్వనున్నట్లు హనుమకొండ ఆరెపల్లిలోని టీఎస్ఆర్టీసి జోనల్ స్థాయి ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ అర్పిత ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని ఎస్సీ నిరుద్యోగ యువతీ యువకులు అందరు వినియోగించుకోవాలని ఆమె అన్నారు. దరఖాస్తులను నేటి నుండి ఈ నెల మార్చి 14వ తేది వరకు హనుమకొండ ములుగు రోడ్డులోని అయ్యప్పస్వామి గుడికి ఎదురుగా ఆరెపల్లిలో ఉన్న ఓనల్ స్టాఫ్ ట్రౌనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ అర్పిత ఒక ప్రకటణలో తెలియజేశారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని ఎస్సీ నిరుద్యోగ యువతీ యువకులు అందరు వినియోగించుకోవాలని అన్నారు. హనుమకొండ ములుగు రోడ్డులోని అయ్యప్పస్వామి గుడికి ఎదురుగా ఆరెపల్లిలో ఉన్న జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ కార్యాలయంలో అభ్యర్థులు తమ దరఖాస్తులను స్వయంగా సమర్పించ వలసిందిగా కోరారు. మరిన్ని వివరాలకు 8008136611, 0870-2982043, 7382854643 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## మాస్ సావిత్రికి సన్మానం

ప్రభాతవార్త- బాలసముద్రం:



మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆటు పోట్లు ఎదుర్కొని జైలు సైతం లెక్క చేయకుండా ఉద్యమంలో పాల్గొని ప్రత్యేక తెలంగాణ సాధించడంలో ముందడుగులో ఉన్నటువంటి ఎంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ కామ్రేడ్ మాస్ సావిత్రికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా చిరుసన్మానం చేయడం జరిగింది. హన్మకొండ జిల్లా కార్యదర్శి ఎన్‌రెడ్డి, హంసరెడ్డి, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న, ఏఐఎఫ్టీఎస్ రాష్ట్ర ధ్రాన కార్యదర్శి గడ్డం నాగార్జున బిచ్చునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖని మర్యాదపూర్వకంగా కలిసిన రామాలయ కమిటీ సభ్యులు

ప్రభాతవార్త-కరీమాబాద్:



శివనగర్ రామాలయంకు శుక్రవారం విచ్చేసిన దేవాదాయ మరియు అటవీశాఖ మంత్రివర్యులు కొండా సురేఖని దేవాలయ కమిటీ మరియు పద్మలయ సంగము కమిటీతో 35వ డివిజన్ కాంటెస్టింట్ కార్పొరేటర్ మేరుగు అశోక్ మార్యదపూర్వకంగా కలిసి అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు మరియు శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సింగరాయ ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న వైస్ ఎంపీపీ తంగేడ నగేష్

ప్రభాతవార్త, ఎల్కతుర్తి:



శివరాత్రి పర్వదినమా మండలంలోని సూరారం గ్రామంలో అతి పురాతనమైన శివాలయం సింగరాయ దేవాలయంలో ఎల్కతుర్తి వైస్ ఎంపీపీ తంగిడ నగేష్ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసుకున్నారు. వారితోపాటు సింగల్ విండో అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి రమా రవీందర్ గౌడ్, కుటుంబ సభ్యులు కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే దామెర ఎల్కతుర్తి జిలుగురు జగన్నాథన పూర్ వల్భాపుర్‌లోని పశుపతి ఆలయంలో శివ భక్తులు శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా వివిధ ఆలయాల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మండల కేంద్రంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు గోలి రాజేశ్వరరావు, యూత్ నాయకులు శీలం అనిల్‌కుమార్, శివ పార్వతి కళ్యాణ ఉత్సవాల్లో పాల్గొన్నారు. దామెర శ్రీ వెంకటేశ్వర ఆలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, జాగారలు చేపట్టి ప్రత్యేక పూజలు జరుపుకున్నారు.

## త్రిపుటేశ్వరాలయ సందర్శించిన జడ్పీ చైర్మన్ సుధీర్

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



ముత్తారం త్రి కుటేశ్వరాలయంలో హనుమ కొండ జడ్పీ చైర్మన్ సుధీర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా జడ్పీ చైర్మన్ సుధీర్ మహాశివరాత్రి పర్వదినాన త్రి కోటేశ్వర ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ.. ఎండలు మండి, పంటలు ఎండుతున్న దైవ సంకల్పంతో వర్షాలు కురిసి రైతులకు పంట సమృద్ధిగా పండాలని దేవుని వేడుకున్నారని అన్నారు. మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మారపాటి మహేందర్ రెడ్డి, లాజరస్ ఏనుగు సత్యవతి సురేందర్ రెడ్డి, మాడుగుల అశోక్, సురేష్, సమ్మయ్య తదితర బీఆర్ఎసన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల మధ్య వైషమ్యాలు పెంచే వ్యాఖ్యలను హరీష్ రావు మానుకోవాలి

### ఉపాధ్యాయ, ఉద్యోగులకు క్షమాపణ చెప్పాలి
### ఎస్టీయు జిల్లా అధ్యక్షులు శిరుప సతీష్ కుమార్
### ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధుసూదన్




ములుగు, మార్చి 8, (ప్రభాతవార్త :

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం కోసం అహర్నిశలు కృషి చేసిన ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాలను నీచంగా చూసి అనేక రకాలుగా అవమానించిన వారి సమస్యలు పరిష్కరించకుండా కొత్త సమస్యలు సృష్టించడమే పరమావధిగా అమలు చేసేది ఉపాధ్యాయ, ఉద్యోగులే అన్న విషయం కూడా పరిగణంలోకి తీసుకోకుండా 10 సంవత్సరాల పాటు పరిపాలన చేసి ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా మళ్లీ ప్రజల్లో భాగస్వామ్యమైన ఉపాధ్యాయ, ఉద్యోగులను ప్రజల నుంచి వేరు చేసే విధంగా కుట్రలు పన్నుతూ ప్రజలను ఉపాధ్యాయ, ఉద్యోగులపై రెచ్చగొట్టే విధంగా తీన్నీరు హరీష్ రావు చేసిన వ్యాఖ్యలను ఎస్టీయు ములుగు జిల్లా పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు శిరుప సతీష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధుసూదన్ లు అన్నారు. తమ పార్టీకి చెందిన నాయకులకు చెందిన సాగులో లేని భూములను కూడా రైతు బంధు డబ్బులను అక్రమంగా దారి మళ్లించిన నాయకులు ఎంత మంది ఉద్యోగులు ఏసీలలో కూర్చొని పనిచేస్తున్నారనే విషయం తెలియకుండా పది సంవత్సరాలు పరిపాలన చేశారని తెలిపారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేలు తమ ఇష్టానురీతిలో వేతనాలు పెంచుకొని, ఉపాధ్యాయ, ఉద్యోగుల వేతనాలు పెంచినట్టు దుష్ప్రచారం చేసి ప్రజల్లో ఉద్యోగుల పట్ల కక్ష పెంచే విధంగా వ్యవహరించి ప్రస్తుతం ఫలితం అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా తన్నీరు హరీష్‌రావు చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని, ఉపాధ్యాయ ఉద్యోగులకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

## బాల కుమారస్వామిని దర్శించుకున్న మంత్రి సీతక్క

### డా. అల్లెం అప్పయ్య ఆధ్వర్యంలో మంత్రి సన్మానం
### 34 కోట్లతో జంగాలపల్లి నుండి జగ్గన్నగూడెం వరకు రోడ్డు

ములుగు, మార్చి 8, (ప్రభాతవార్త :

పంచాయతీ రాజ్ శాఖా మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) బాల కుమారస్వామి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ గిరిజన పూజారులు ఆమెను స్వాగతించి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జంగాలపల్లి నుండి జగ్గన్న గూడెం వరకు రూ. 34 కోట్లతో డబుల్ రోడ్డు పనులను త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. మన పూర్వీకులు మనకు ఇచ్చిన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. మంత్రి హోదాలో మొదటి సారిగా అంకన్నగూడెం గ్రామానికి వచ్చిన సీతక్కను డా. అల్లెం అప్పయ్య ఆధ్వర్యంలో గిరిజన పూజారులు, గ్రామస్తులు శాలువా కప్పి మెమొంటో అందించి సత్కరించారు.



## సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ప్రారంభించిన మంత్రి జి. కిషన్ రెడ్డి

### హాజరైన మంత్రి సీతక్క, ఎంపీ మాలోతు కవిత

ములుగు, మార్చి 8, (ప్రభాతవార్త :

ములుగు జిల్లాలోని జాకారంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో సమ్మక్క సారలమ్మ సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ క్యాంపస్‌ను కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి జి. కిషన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి డా. అనసూయ (సీతక్క), మహబూబాబాద్ ఎంపీ మాలోతు కవితలతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ములుగు గిరిజన ప్రాంతంలో సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీని ప్రారంభించడం సంతోషంగా ఉందని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో గిరిజనుల అక్షరాస్యత శాతం 49 శాతం ఉందని, గిరిజన మహిళల్లో 39 శాతం ఉందని వందకు వంద శాతం గిరిజనులలో అక్షరాస్యత శాతం పెంచడమే ముఖ్య ఉద్దేశ్యమని, అందుకే ట్రైబల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ట్రైబల్ యూనివర్సిటీ కోసం కేంద్రం రూ. 889.07 కోట్ల రూపాయల నిధులను కేటాయించిందని తెలంగాణ ప్రాంతంలో ఉన్నత విద్య యొక్క ప్రాముఖ్యత మరియు నాణ్యత ను మెరుగుపరచడానికి ఇదొక సువర్ణావకాశమని ఆయన తెలిపారు. 2024, 2025 విద్యా సంవత్సరం నుంచి ప్రస్తుతం ఏర్పాటు చేసిన జాకారం యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో రెండు కోర్సులతో తరగతులను ప్రారంభించడం జరుగుతుందని, స్థానిక యువత యూనివర్సిటీలో ప్రవేశం కోసం దరఖాస్తులు సమర్పించి ప్రవేశం పొందాలని ఆయన కోరారు. ఈ యూనివర్సిటీలో 35 శాతం ప్రత్యేకంగా గిరిజన విద్యార్థుల కోసం సీట్లను కేటాయించడం జరిగిందని మంత్రి వివరించారు. త్వరలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిల చేతుల మీదుగా భూమి పూజా చేయడానికి సన్నాహాలు చేయాలని యూనివర్సిటీ ఏర్పాటు కోసం కేటాయించిన స్థలంలో నిర్మాణ పనుల కోసం టెండర్ ప్రక్రియ ప్రారంభించాలని సూచించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు ప్రాంతంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని, ములుగు ప్రాంతం టూరిజం హబ్‌గా మాత్రమే ఉందని, గిరిజన యూనివర్సిటీతో టూరిజం ఎడ్యుకేషన్ హబ్‌గా మారుతుందని అన్నారు.




ములుగు జిల్లా అనేక టూరిజం ప్రాంతాలతో ఉందని, దేశం నలుమూలల నుండి సందర్శకులు ఎక్కువ సంఖ్యలో వస్తున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాంత అభివృద్ధిపై దృష్టి పెట్టి మరింత అభివృద్ధి చేయడం కోసం నిధులు మంజూరు చేయాలని తద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు దొరుకుతాయని తెలిపారు. మహబూబాబాద్ ఎంపీ మాలోతు కవిత మాట్లాడుతూ ములుగు ప్రాంత ఆరాధ్య దైవాలుగా సమ్మక్క సారక్కలు ఉన్నారని, వనదేవతల పేరున యూనివర్సిటీ ప్రారంభించడం సంతోషంగా ఉందని తెలిపారు. యూనివర్సిటీ ఏర్పాటు తో స్థానిక గిరిజన యువతకు విద్య ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శబరీష్, ఐటిడిఏ పీఓ చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జీ, మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్, ఆర్‌డిఓ సత్యపాల్ రెడ్డి, కంట్రోలర్ అండ్ ఎగ్జామినేషన్ పోరిక తుకారాం, ఓఎస్‌డి డా. వంశీ కృష్ణారెడ్డి, యూనివర్సిటీ ఇంజనీర్ హనుమంతరావు, డైరెక్టర్ ఐటి డా. సంజయ్ కుమార్ శర్మ, డిప్యూటీ రిజిస్ట్రార్ అభిషేక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.




## స్త్రీ శక్తిని ప్రపంచానికి చాటి చెప్పాలి
## మహిళలు సాధికారత సాధించాలి

### టీఈఏ వర్కింగ్ ప్రసిడెంట్ నాగేశ్వర్ రావు
### టీఈఏ ములుగు జిల్లా అధ్యక్షులు గుల్లగట్టు సంజీవ
### ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘం జనగాం బాబురావు

ములుగు, మార్చి 8, (ప్రభాతవార్త :



అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ములుగు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో గ్రామ పంచాయతీ లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికురాలు దాసరి నర్సమ్మ, వీధి వ్యాపారం చేసే నీలం సాంబక్క అనే వికలాంగురాలు మహిళలకు టైలరింగ్, కూరగాయల వ్యాపారం చేసే షేక్ నజీరా లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ స్టేట్ వర్కింగ్ ప్రసిడెంట్ మడుగూరి నాగేశ్వర్ రావు మాట్లాడుతూ స్త్రీ శక్తిని ప్రపంచానికి చాటి చెప్పాలని, మహిళలు సాధికారతను సాధించాలని తెలిపారు. అవనిలో సగం, ఆకాశంలో సగం అయిన మహిళలు పిల్లలకు తొలి గురువని, నడక, నడత, క్రమశిక్షణ నేర్పిన మహనీయురాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రామప్పలో ఉచిత వాటర్ పంపిణీ కేంద్రం ప్రారంభం

### గంగిశెట్టి శ్రీనివాస్ సేవలు అభినందనీయం
### వెంకటాపూర్ సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ చల్ల రాజు
### రామప్ప దేవాలయం ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ బిల్ల శ్రీనివాస్



ములుగు, మార్చి 8, (ప్రభాతవార్త :

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన రామప్ప దేవాలయంలో మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గంగిశెట్టి శ్రీనివాస్ తన తల్లి కీ.శే. గంగిశెట్టి సరస్వతి స్మారకార్థం భక్తులకు ఉచితంగా మినరల్ వాటర్ పంపిణీ కేంద్రం గురువారం ఉదయం ఏర్పాటు చేశారు. ఈ పంపిణీ కేంద్రాన్ని వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు, రామప్ప దేవాలయం ఈఓ బిల్ల శ్రీనివాస్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పన్నెండేళ్ల నుండి రామప్పలో భక్తులకు ఉచితంగా త్రాగునీటిని అందించడం అభినందనీయమని తెలిపారు. రామప్పకు వచ్చే భక్తులకు ఉచిత మినరల్ వాటర్ పంపిణీ ఎంతగానో ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు. అలాగే అంకన్న గూడెం గ్రామంలో బాల కుమారస్వామి జాతరలో కూడా ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మినరల్ వాటర్ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని డిఎంఅండ్‌హెచ్ఓ డా. అల్లెం అప్పయ్య హాజరై ఉచిత వాటర్ పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ములుగు లయన్స్ క్లబ్ ప్రసిడెంట్ డా. పూజారి రఘు, సెక్రటరీ చుంచు రమేష్, పిజెడిసి సానికొమ్ము రవీందర్ రెడ్డి, లయన్ ముక్కు సుబ్బారెడ్డి, మార్క సంతోష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

## ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు ప్రారంభం

## ఇనిస్టిట్యూషన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎర్రబెల్లి సువర్ణ

*పోచమ్మ మైదాన్, మార్చి 08, ప్రభాతవార్త*



వరంగల్ నగరంలోని ఆరేపల్లిలో గల ప్రతిమ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ క్యాన్సర్ నివారణకు ఎన్నో అవగాహన సదస్సులు నిర్వహిస్తూ అత్యంత ఆధునిక వైద్య సదుపాయాలతో క్యాన్సర్ రోగులకు వైద్య సేవలు అందిస్తున్న ప్రతిమ క్యాన్సర్ ఇన్సిస్టిట్యూట్‌లో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోతనసవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎస్‌విఎస్ గ్రూఫ్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎర్రబెల్లి సువర్ణ విచ్చేసి జ్యోతి ప్రజల్వన చేసి మహిళలందరికీ ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపుతో పాటు మహిళా దినోత్సవ వేడుకలు ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళా సాధికారత అనేది ఒకశక్తి, అది సాధ్యమవ్వాలంటే ప్రతి మహిళా కూడా ఇంటి నుంచి మొదలు ప్రతి విషయంలో తన అభిప్రాయానికి, ఆలోచనకి, ఆచరణకి, నిర్ణయాలకు అనుగుణంగా సముచిత స్థానం ఉండాలని, అలా మహిళల సాధికారత సాధ్యమవుతుందని డాక్టర్ ఎర్రబెల్లి సువర్ణ అన్నారు ప్రతి మహిళా అన్ని విషయాలతో పాటు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, వివిధ కారణాల వల్ల మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడంలో చాలా నిర్లక్ష్యం వహిస్తారని అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతిమ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహిస్తున్నామని, దీనిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని గైనకాలజిస్టు డాక్టర్ సుమిత్ర తిప్పని అన్నారు. మహిళల్లో అండాశయ క్యాన్సర్, అలాగే బ్రెస్ట్ క్యాన్సర్ సర్వసాధారణమని, ఈ క్యాన్సర్ లక్షణాలు బయటపడే సమయానికి చాలా ఆలస్యమవుతుందని, అందువల్లే వైద్య సాయం చికిత్స అనుకున్నంత మేర ఫలితాలు ఇవ్వకపోవచ్చని అభిప్రాయపడ్డారు. ఉచితంగా స్క్రీనింగ్ చేసేందుకు ప్రతిమ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ యాజమాన్యం వారు ముందుకు వచ్చారు. మహిళల ఆరోగ్య సంరక్షణలో ప్రతిమ యాజమాన్యం ఎల్లపుడు ముందు ఉంటుందని, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతిఒక్క మహిళకు ఈ స్క్రీనింనగ్ పరీక్షలు ప్రతిమ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ వరంగ్‌లో ఉచితంగా ఈనెల 1 నుంచి 31 వరకు చేస్తున్నామని తెలిపారు. ప్రతి క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ ఛీప్ సర్జికల్ అంకాలజిస్టు డాక్టర్ అవినాష్ తిప్పని తెలిపారు. బ్రెస్ట్ క్యాన్సర్ అండాశయ క్యాన్సర్ లక్షణాలు ముందుగానే గుర్తిస్తే పూర్తిగా నివారించడం సాధ్యమవుతుందని, దీని కోసం అత్యాధునిక స్క్రీనింగ్ పరీక్షలు అందుబాటులో ఉన్నాయన్నారు. వీటి ద్వారా క్యాన్సర్ లక్షణాలు ముందుగానే గుర్తించవచ్చని, ప్రతిమ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ మెడికల్ అంకాలజిస్టు డాక్టర్ రాహుల్ నారాయణ మద్ది తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఫార్మసీ కాలేజీల నుంచి పెదనద ఎత్తున విద్యార్థులు మహిళలు పాల్గొన్నారు. డాక్టర్ సర్వానుభవ డాక్టర్ ఎస్.పావని, (ప్రొపెసర్ ఇన్ ఫార్మసిటిక్స్) వాగ్దేవి ఫార్మసీ కాలేజీ, స్వాతి (అసిస్టెంట్ ప్రొపెసర్) కేర్ ఫార్మసీ కాలేజీ తదితరులు పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు 9345108108, 7093322505, 7337313271 ఫోను నెంబర్లలో

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ రోజున ఓ మహిళా రోదన

## చలించి పోయిన మంత్రి కొండా సురేఖ

*పోచమ్మ మైదాన్, మార్చి 08, ప్రభాతవార్త*



మహిళలు ఎక్కడ పూజించబడతారో అక్కడ దేవతామూర్తులు కొలువు తీరుతారని పదేపదే అందరూ చెబుతూ ఉంటారు కాని ఇప్పటికీ స్త్రీలకు జరుగుతున్న అన్యాయాలకు ఎక్కడికి వెళ్లినా నిరుత్సాహమే ఎదురవుతున్నాయి. ఇందుకు నిదర్శనమే శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున కమలాపూర్‌కు చెందిన రేణుక ఓ మహిళా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ కాళ్ల మీదపడి తన భర్త మానసికంగాను, శారీరకంగాను వేధింపులకు గురి చేస్తున్నాడని తన రోదనను ఎక్కడికి వెళ్లినా పట్టించుకునే వారే లేరని అమ్మా సురేఖమ్మ తనను కాపాడు అంటూ తన గోడు వెల్లబుచ్చుకుంది. కాగా చాలాసార్లు పోలీసు స్టేషన్‌కి వెళ్లానని తనకు న్యాయం జరగలేదని కన్నీళ్లు పెట్టుకుంది. వరంగల్ నగరంలోని ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు శుక్రవారం ఎంజిఎం ఆస్పత్రికి వచ్చిన మంత్రి కొండా సురేఖను చూసి అదే ఆస్పత్రికి వైద్యం కోసం వచ్చిన కమలాపూర్‌కు చెందిన రేణుక అనే మహిళ మంత్రి కొండా సురేఖను చూడగానే తనలో ఉన్న దిగుమింగు లేక భర్త నుంచి తనకు విముక్తి కలిగించమని బోరున ఏడ్చింది. భర్త వేధింపుల కారణంగా ఆ మహిళ రెండు చేతులకు గాయాలు కావడంతో కట్లు కట్టుకుని గాయాలతో ఉన్న తన పరిస్థితిని చూసి మంత్రి కొండా సురేఖ చలించిపోయి ఏమి జరిగిందని ఆమెను పూర్తి వివరాలు తెలుసుకుని వెంటనే వరంగల్ కమిషనర్ అంబర్ కిశోర్‌ఝాకి ఫోన్‌కాల్‌లో విషయం వివరించి సంబంధిత అధికారులు తెలపమని మంత్రి సురేఖ ఆదేశించారు. మంనరతి స్పందించిన తీరు అలాగే సదరు మహిళ పట్ల చూపిన ఔదార్యానికి అక్కడున్న వారు అంతా మంత్రిని అభినందించారు.

# కమనీయం...శివపార్వతుల కళ్యాణం

## పాల్గొన్న ఎమ్మెల్యే మురళీనాయక్

*గూడూరు, మార్చి 8, ప్రభాతవార్త*



మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా స్థానిక సనాతన శివాలయంలో శుక్రవారం రాత్రి శివపార్వతుల కళ్యాణోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఉదయం నుండి ప్రత్యేక పూజలు, హోమాల అనంతరం సాయంత్రం శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో ఎదుర్కోళ్ల కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. అక్కడి నుండి శివపార్వతుల విగ్రహాలను ఊరేగింపుగా శివాలయానికి తరలించి కళ్యాణమండపానికి చేర్చారు. కాగా మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్, ఆయన సతీమణి ఉమా నాయక్‌లు ఈ కళ్యాణోత్సవ వేడుకకు హాజరు కాగా వారికి ఆలయ కమిటీ చైర్మన్ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికి సన్మానించారు. ఎమ్మెల్యే దంపతులు వేదికపై ఆసీనులు కాగా ఆలయ అర్చకుడు భానుశాస్త్రి ఆధ్వర్యంలో అర్చకుల బృందం శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ వేడుకను పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు తిలకించి పులకించిపోయారు. కార్యక్రమంలో రాజకీయ పార్టీల నాయకులు, ప్రముఖులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## శివాలయంలో మంత్రి సీతక్క ప్రత్యేక పూజలు

*ఏటూర్‌నాగారం, మార్చి 8, ప్రభాతవార్త:*



మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా స్థానిక శివాలయంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమశాఖల మంత్రి సీతక్క ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, మంత్రి సీతక్కకు మేళతాళాలతో ఎదురేగి పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త

మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్‌రెడ్డి

*ఐనవోలు,మార్చి 8,ప్రభాతవార్త*



ఐనవోలు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పోలేపల్లి శంకర్‌రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ మురళీ దంపతుల ఆధ్వర్యంలో శంకర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఆయనతో పా టు మాజీ సర్పంచ్, బిఆర్ఎప్ మండల నాయకుడు పల్లకొండ సురేష్, హసన్‌పర్తి ఎంపీపీ కేతిపాక సునీత బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరినట్లు ఆయన తెలిపారు.

## ఏనుమాముల పోలీసు ఇన్‌స్పెక్టర్‌గా పులి రమేష్

*పోచమ్మ మైదాన్, మార్చి 08, ప్రభాతవార్త*



వరంగల్ కమిషనర్ పరిధిలో ఇటీలవ ఇన్స్‌పెక్టర్ల బదిలీల జరిగాయి. ఇందులో భాగంగా శుక్రవారం ఏనుమాముల పోలీసు స్టేషన్‌కు నూతనంగా సిఐగా పులి రమేష్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఎస్ఐలు పోగుల శ్రీకాంత్, రాజు, సిబ్బంది బాధ్యతలు చేపట్టిన సిఐ రమేష్‌కు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## వికలాంగులకు బైక్స్ పంపిణీ

*నడికూడ,ప్రభాతవార్త*



పోచంపల్లి ఫౌండేషన్ ద్వారా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి వరికోల్ గ్రామంలోని నలుగురు వికలాంగులకు హన్మకొండలోని బైక్ షోరూంలో బైక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పోచంపల్లికి వికలాంగులు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు మండలంలో కరెంట్ నిలిపివేత

*నడికూడ,ప్రభాతవార్త:*

నేడు నడికూడ మండలంలోని గ్రామాల్లో ఉదయం 7:30 నుండి 10 గంటల వరకు కరెంట్ నిలిపివేయనున్నట్లు ఏఈ విశ్వప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల దృష్ట్యా కరెంట్ నిలిపివేయడం జరుగుతుందని ప్రజలు, రైతులు సహకరించాలని కోరారు.

# మూడు దశల్లో సోషల్ ఆడిట్ గ్రామసభలు

**ఆడిట్ ప్రారంభానికి ముందే ఫిర్యాదులు**

*గూడూరు, మార్చి 8, ప్రభాతవార్త*

మండలంలో ఉపాధిహామీ పనులపై చేపడుతున్న సోషల్ ఆడిట్‌కు సంబంధించి మూడు దశల్లో గ్రామసభలు నిర్వహించేందుకు అధికారులు షెడ్యూల్ నిర్ణయించారు. మండలంలో ఉన్న మొత్తం 39 గ్రామ పంచాయతీలలో ప్రతి విడతలో 13 పంచాయతీల చొప్పున ఈనెల 10 నుండి 18 వరకు గ్రామసభల నిర్వహణకు తేదీలు ఖరారు చేసారు. ఆ వివరాలను ఇజిఎస్ ఎపిఓ బన్సీలాల్ విలేకరులకు తెలిపారు. మొదటి విడత ఈనెల 10న బ్రాహ్మణపల్లి, 11న సీతానాగారం, భూపతిపేట, జగన్నాయకులగూడెం, పొనుగోడు, రాములుతండా, మట్రిమిట్ట, బొల్లెపెల్లి, బొద్దుగొండ, గుండెంగ, చిన్న ఎల్లాపురం, పాటిమీదితండా, 12న మట్టెవాడ, రెండవ విడతలో 13న లైన్‌తండా, 14న మచ్చర్ల, వెంగంపేట, అప్రాజుపల్లి, పడమటితండా, చిర్రకుంటతండా, ఏపూరు, దుబ్బగూడెం, ఎర్రకుంటతండా, మదనాపురం, దామరవంచ, తీగలవేణి, 15న హనుమాన్‌తండా, మూడవ విడతలో 17న గూడూరు, కొల్లాపురం, కోబల్ తండా, జంగుతండా, గాజులగట్టు, నాయకపల్లి, అయోధ్యాపురం, గోవిందాపురం, రాజన్‌పల్లి, రాంసి ంగ్‌తండా, చక్యతండా, లక్ష్మీపురం, ఊట్ల గ్రామాలలో గ్రామసభలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. డిఆర్‌పిల నేతృత్వంలో గ్రామ ఆడిట్ బృందాలు తొలుత గ్రామాల్లో పర్యటించి అక్కడ చేపట్టిన ఉపాధి పనులు పరిశీలిస్తారు. చెల్లింపులు జరిపిన తీరును, రికార్డుల నిర్వహణ తీరును తనిఖీ చేస్తారు. ఈ తనిఖీలు గుర్తించిన వాటిని ఆయా తేదీల్లో గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణాల్లో నిర్వహించే గ్రామసభల్లో ప్రజల ముందు వెల్లడిస్తారు. అన్ని గ్రామాల్లో గ్రామ సభలు పూర్తి చేసిన తర్వాత చివరగా మండల ప్రజావేదిక నిర్వహిస్తారు. హరితహారం పనుల్లో ఈ అవకతవకలు చోటు చేసుకు న్నాయని, రూ.15 లక్షల మేర ఉపాధి నిధులు పక్కదారి పట్టాయని ఆరోపించారు. ఈమేరకు మండల పరిషత్ అధికారి వీరస్వామికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసారు. కాగా దీనిపై విచారణ జరిపి నిజానిజాలు తెలుసుకుంటామని ఫిర్యాదు దారులకు ఎంపిడిఓ హామీ ఇచ్చారు.

# ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**-కిక్కిరిసిన రామలింగేశ్వరస్వామి ఆలయం**

**-ప్రత్యక పూజలు చేసిన ఎమ్మెల్యే మురళీనాయక్**

*మహబూబాబాద్,మార్చి 8,ప్రభాతవార్త*





మహబూబాబాద్ జిల్లాకేంద్రంతో పాటు జిల్లాలోని అన్ని గ్రామాల్లో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయాలన్నీ భక్తులతో కిక్కిరిసాయి. శుక్రవారం పట్టణంలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు రంగావఝుల సుధాకరశాస్త్రి, చిట్టా శ్రీకాంత్ శాస్త్రిల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ ఆలయానికి చేరుకోవడంతో ఆలయ అర్చకుడు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజల ఆరికంగా ఎదగాలని వేడుకున్నట్లు తెలిపారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా తమ మొక్కులు చెల్లించుకోవాలని కోరారు. ఉదయం 4గంటల నుండి 5.30గంటల వరకు రుద్రాభిషేకం నిర్వహించారు. 6గంటల నుండి భక్తుల సౌకర్యార్థం సందర్శనకు ఏర్పాటు చేశారు. భక్తులకు మంచినీటి సౌకర్యం, క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కార్యనిర్వహణ అధికారి బోగోజు బిక్షమాచారి సకల సౌకర్యాలు కల్పించారు.

# కోపాకుల చెరువు శిఖం భూముల అన్యాక్రాంతం

**-రాత్రికి రాత్రే జోరుగా మట్టి తవ్వకాలు**

**-అక్రమంగా చెట్లు నరికి కాల్చివేస్తున్న ప్రబుద్ధులు**

**-నష్టపోతామంటున్న మత్స్యకారులు, రైతులు**

**-అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి**

*ప్రభాతవార్త- చెన్నారావుపేట:*

ఎక్కువ విస్తీర్ణం కలిగి పంటలకు సాగునీటిని అందించే కోపాకుల చెరువు శిఖం భూములు క్రమేణా ఆక్రమణకు గురవుతున్న దుస్థితి మండలం లోని చెన్నారావుపేట గ్రామంలో నెలకొంది. మండలం లోనే కోపాకుల చెరువు అతిపెద్ద విస్తీర్ణం కలిగినదిగా చెప్పుకోవచ్చు. ఈ చెరువు పైన్నే చెన్నారావుపేట, ఖాదర్‌పేట, ఈర్య తండా, కట్టయ్యపల్లి, తదితర గ్రామాల రైతులు ఆధార పడి ఉంటారు. ప్రస్తుతం 358 సర్వే నెంబర్‌లో 334 ఎకరాల్లో శిఖం విస్తరించి ఉందని రైతులు పేర్కొంటున్నారు.

**రాత్రికి రాత్రే మట్టి తవ్వకాలు....**

కాగా నీళ్లు ఇంకిపోతుండటంతో కొంత మంది దళారులు చెరువు మట్టిపై కన్నేశారన్నారు. యంత్రాల సహాయంతో రాత్రికి రాత్రే తవ్వకాలు చేపడుతున్నారన్నారు. శిఖంలో ఎక్కడ చూసినా తీసిన కందకాలు, గుంతలే దర్శనమిస్తున్నాయి. చెంతనే ఉన్నటువంటి అలాగే మత్తడికి సమీపంలో ఖాదర్‌పేట రైతులు రోజు రోజుకు భూములను కబ్జా చేస్తున్నారంటున్నారు. అంతేగాక చెరువు కట్ట మొదట్లో ఉండాల్సిన మత్తడి కాల్వ కనుమరుగై పోయిందంటున్నారు.



**భూములు అన్యాక్రాంతం.....**

కాగా శిఖం వద్ద భూములు రోజు రోజుకు ఆక్రమణకు గురవతున్నాయంటున్నారు. ఇప్పటికే జనార్థన్‌తో పాటు నదయ్య, నర్సింహారెడ్డి, పోషయ్య, రఫి, కొమురయ్యలు భూములను చదును చేస్తూ పంటల సాగు చేస్తున్నారన్నారు.

**అక్రమంగా చెట్ల నరికివేత....**

చెరువు కట్ట తూము వద్ద ఉండే పెద్ద వృక్షాలు, చెట్లు నరికి వేతకు గురయ్యాయని రైతులు ఆరోపిస్తున్నారు. ఇట్టి కలపను ఇటుక బట్టీలకు వాడుతుండగా మరికొంత మంది యంత్రాల సహాయంతో రాళ్లను తొలగించి మట్టిపోసి చదును చేస్తున్నారన్నారు.

**మత్స్యకారులు, రైతులు ఆందోళన....**

కాగా కోపాకుల చెరువు వద్ద జరుగుతున్న తతంగాన్ని చూసిన మత్స్యకారులు రైతులు, ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు చింతకాయల నరేందర్ ఆధ్వర్యంలో చెరువు వద్దకు వెళ్లి భూములను పరిశీలించి ఆశ్చర్యపోయారు. శిఖం భూములు అన్యాక్రాంతం కావడం వల్ల మత్స్య కారుల జీవనోపాధికి ఆటంకం కలగుతుందన్నారు. అంతేగాక చెరువులో నీళ్లు ఉండక చెరువుపై ఆధారపడే రైతుల పంటలు ఎండే పరిస్థితి ఉందంటు న్నారు. ఇలానే జరిగితే శిఖం భూములు కను మరుగయ్యే పరిస్థితి ఉందంటు న్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి జరుగు తున్న తతంగంపై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో మత్స్యకారుల సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని వారు పేర్కొన్నారు. వీరి వెంట ఆ సంఘం బాధ్యులు హంస నరేష్, హంస మహేందర్, జట్టబోయిన వీరభద్రయ్య, వరం గంటి సంతోష్, లక్క కుమారస్వామి, మండల రాజు, హంస కుమారస్వామి, పట్టల నర్సయ్య, భద్రయ్య తదితరులు ఉన్నారు.



## శివనామ స్మరణతో

# మారుమ్రోగిన కురవి

**-కురవి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు**

**-భక్తులతో కిక్కిరిసిన ఆలయం**

**-ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు**

*కురవి,మార్చి8,ప్రభాతవార్త*



భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారి ఆలయంలో శుక్రవారం మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. అధికసంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. శివనామ స్మరణతో కురవి ప్రాంతమంతా మారుమోగింది. ఆలయ వంశం పారంపర్య అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్, రమేష్ అర్చకులు ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహించారు. ఉదయం 4గంటల నుండి స్వామి వారిని భక్తులు దర్శించు కున్నారు. అర్చకులు స్వామివారికి పూర్ణాభిషేకం నిర్వహించారు. అదేవిధంగా శివాలయం నందు ఉదయం 5గంటల నుండి రాత్రి 12గంటల వరకు పార్వతి రామలింగేశ్వరస్వామికి అభిషేకాలు నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. పోలీసులు గట్టిబందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు వీరభద్ర స్వామిని దర్శించుకున్నారు. జిల్లా నలుమూలల నుండి భక్తులు ఆల యానికి రావడంతో కురవి ప్రాంతమంతా సందడివాతావరణం నెలకొంది.

## లోకాన్ని శాసించే శక్తి

# నారీలోకానికే ఉంది

**- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

లోకాన్ని శాసించే శక్తి ఒక్కనారీలోకానికే ఉందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. శుక్రవారం పాలకుర్తి మండల కేంద్రంలోని బృందావన్ గార్డెన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గృహజ్యోతి కింద 200యూనిట్లు ఉచిత విద్యుత్, మహాలక్ష్మీపథకం కింద రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద 250 చం.గజాలతో పాటు ఇంటిని నిర్మించుకునేందుకు రూ.5లక్షలు అంద చేస్తామని ఫ్లెక్సీని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఆవిష్కరించి ప్రదర్శించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ లోకాన్ని శాసించే శక్తి నారీలోకానికే ఉందని, మహిళల్లో చైతన్యం మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతీ మహిళ సాధికారతకు పురుషుని ప్రోత్సాహం కూడా అవసరమని, అప్పుడే అభివృద్ధి పథంలో రాణిస్తారని అన్నారు. కుటుంబ ఆర్థిక ప్రగతికి మహిళ ప్రతీక అని, మహిళలు విద్యలో రాణించడం వలన కుటుంబ అభివృద్ధి ముడిపడి ఉంటుందన్నారు. మహిళలు పాఠశాల విద్యతోపాటు ఉన్నత విద్య అభ్యసించేందుకు తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని, ఉన్నతంగా రాణించడంతోపాటు సాధికారత సాధించే దిశగా మార్గనిర్దేశం చేపట్టామని, ఉద్యోగాలకు కావాల్సిన నైపుణ్యంకోసం స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ కేంద్రాలను పెట్టేందుకు ప్రణాళిక రూపొందించామని త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. మహిళా దినోత్సవం పురస్కరించుకుని మహిళలు నృత్యాలతో అలరింప చేశారు. సమాజంలో వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ అధికారి జె.జయంతి, జనగామ, తొర్రూరు సీడీపీవోలు డెబోరా, హైమావతి, సంక్షేమశాఖ సూపర్‌వైజర్లు వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలు పాల్గొన్నారు.



# హర హర మహాదేవ, శంభో శంకర

మొదటి పేజి తరువాయి :

తెల్లవారు వేకువజామునుండే భక్తులు రుద్రేశ్వరునికి అభిషేకాలు చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న శివాలయాలకు క్యూ లైన్లలో నిలబడి పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల ప్రజలు పిల్లల నుండి పెద్దల వరకు ఆలయాలకు వచ్చి శివపార్వతులను దర్శించుకున్నారు. నగరంలోని ఆలయాల వద్ద ప్రభుత్వ అధికారులు దేవాలయ శాఖాధికారులతో పాటు పోలీసులు గట్టి భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు. భక్తులకు ఎలాంటి అంతరాయం జరగకుండా హన్మకొండ నగరంలోని చారిత్రాత్మకమైన వెయ్యి స్థంబాల ఆలయంలో భక్తుల కోసం తగు ఏర్పాట్లు చేశారు. కేంద్ర పర్యాటక, సంస్కృతిక శాఖామంత్రి జీ.కిషన్‌రెడ్డి, రాష్ట్ర దేవాదాయ, అటవీ పర్యావరణ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డితో పాటు ఎమ్మెల్సీ బండ ప్రకాష్,





















మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్, పలువురు కలెక్టర్, సీపీలతో సహా వెయ్యిస్థంబాల ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఓరుగల్లు జిల్లా వ్యాప్తంగా మహాశివరాత్రి వేడుకలు అంగరంగా వైభవంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివుడి పట్ల ఉన్న భక్తిని ప్రజలు చాటు కున్నారు. ముఖ్యంగా మహిళలు, యువ తులు నగరంలోని ఆలయాలకు అత్యధిక సంఖ్యలో పాల్గొని పరమశివున్ని భక్తితో కొలిచారు. తమ కోరికలు తీర్చాలని ప్రజలంతా శివున్ని వేడుకున్నారు.








## అంతా శివనామస్మరనే..

### ఆలయాల వద్ద భక్తుల సందడి
### శివపార్వతుల కళ్యాణానికి ఏర్పాట్లు
### జాగారానికి ఆలయ కమిటీలు ఏర్పాట్లు

మంగపేట మార్చి8, ప్రభాతవార్త



తెల్లవారుజాము నుండే ఆలయాలకు భక్తులు పెద్ద ఎత్తున బారులు తీరారు. శివాలయాల వద్ద శివనామస్మరణ మారుమ్రోగింది. అన్ని ఆలయాల వద్ద పెద్ద ఎత్తున ఆలయ కమిటీల వారు ఏర్పాట్లు చేశారు. ఉదయం నుండే పూజా కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించారు. రాత్రి జరిగే కళ్యాణానికి ఏర్పాట్లు చేశారు. శివరాత్రి పండుగను పురష్కరించుకుని శివాలయాలు ముస్తాబు చేశారు. తెల్లవారు జామున గోదావరిలో పవిత్ర స్నానమాచరించిన భక్తులు అక్కడ నుండి శివాలయాలకు వెళ్ళి అక్కడ జరిగే జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉదయం నుండి శివాలయాల్లో అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి సమర్పించిన చీరలను మంగపేటలోని ఉమాచ ంద్రశేఖర స్వామి దేవస్థానంలో సాయంత్రం వేలంపాట నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున వేలంపాటలో వస్త్రాలు పాడుకున్నారు. అనంతరం భజన బృధం భజన కార్యక్రమం నిర్వహించారు. రార్తిఇ 11గంటల నుండి శివకళ్యాణ మహోత్స వాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామాల్లోని పురవీధుల్లో ఉత్స వ విగ్రహాలను ఊరేగించారు. భక్తులు జాగారం చేయడానికి ప్రత్యేక కార్యక్రమాలను ఆలయ కమిటీలు ఏర్పాటు చేసినట్లు ఆలయ చైర్మెన్ కొలగట్ల నరేష్ రెడ్డి, ప్రధాన అర్చకులు విస్సా వజ్జుల నరేష్‌శర్మ తెలిపారు.



# రామప్పను సందర్శించిన కేంద్ర మంత్రి

### ప్రసాద్ స్కీములో రూ.62 కోట్లతో అభివృద్ధి
### పనులు పర్యవేక్షించిన కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి

వెంకటాపూర్, మార్చి 8, ప్రభాతవార్త :

పాలంపేట గ్రామంలోని ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన కాకతీయుల కట్టడం రామప్ప దేవాలయాన్ని మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా కేంద్ర సంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఆలయ అర్చకులు కేంద్ర మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రామప్ప దేవాలయానికి ప్రసాద్ స్కీములో భాగంగా 62 కోట్ల రూపాయలు నిధులను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. అభివృద్ధి నిర్మాణ పనులు త్వరితగతిన నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని తెలిపారు. ములుగు ప్రాంతంలో అనేక పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని వాటి అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. టూరిజం ఎక్కువగా అభివృద్ధి



చేయడం ద్వారా స్థానిక యువతకు కూడా ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శభరీష్, అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జీ, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, ఆర్కియాలజీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ సర్కిల్ అధికారి స్మిత, జిల్లా టూరిజం అధికారి సూర్య కిరణ్, కేంద్ర పర్యాటక శాఖ కన్వర్జెంట్ అసిస్టెంట్ మల్లేశ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**రామప్ప లో అభివృద్ధి పనులు పరిశీలించిన మంత్రి**

ప్రసాద్ పథకంలో మంజూరు చేసిన తీర్థయాత్ర మరియు వారసత్వ అభివృద్ధి రుద్రేశ్వర దేవాలయం (రామప్ప) వద్ద మౌళిక సదుపాయాల ప్రాజెక్టు వ్యయం రూ. 6199.65 లక్షలు భూమి, వివరాలు సైట్ ఏ 10 ఎకరాలు, పనులు జి ప్లస్ 1 గ్లాస్ వర్క్‌తో కూడిన ఫుడ్ కోర్టు అలంకారాలతో కూడిన సావనీర్ స్టాల్స్ (9), టాయిలెట్స్ బ్లాక్ 2, సెక్యూరిటీ క్యాబిన్ 2, కాంపౌండ్ వాల్, అలంకార గేట్లు పరికరాలతో ఫౌంటెన్ నిర్మాణం అలంకారంతో వంపు, సంపు నిర్మాణం పనులను మంత్రి పరిశీలించారు.



జనగామ వార్త



# భక్తి శ్రద్ధలతో మహా శివరాత్రి వేడుకలు

**- చీటకోడూరు రామలింగేశ్వర స్వామి ఆలయంలో మార్మోగిన శివనామస్మరణ**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

మహా శివరాత్రిని పురస్కరించుకుని జనగామ జిల్లా వ్యాప్తంగా శివాలయాలలో భక్తిశ్రద్ధలతో ప్రజలు మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా గురువారం నుంచే శివాలయాలలో నిర్వహించే కళ్యాణోత్సవాలకు ఏర్పాట్లు చేశారు. శుక్రవారం శివాలయాలలో శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలను ఆయా దేవాయాలలోని అర్చకులు ఘనంగా నిర్వహించారు. జనగామ మండలం చీటకోడూరు గ్రామంలో శ్రీ పంచకోసు రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివనామస్మరణతో మార్మోగింది. ఆలయ నిర్వాహకులు ఆలయానికి వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయగా, పోలీసులు బందోబస్తు నిర్వహించారు. భక్తులు వేకువజాము నుంచే ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

-రామలింగేశ్వరున్ని దర్శించుకున్న ఎమ్మెల్యే పల్లా..:



జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి రామలింగేశ్వరస్వామిని దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివాలయంలోని శివలింగానికి అభిషేకాలు చేశారు. అనంతరం వేద పండితులు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందచేశారు. అదేవిధంగా బచ్చన్నపేట మండలం చిన్నరాంచర్ల గ్రామంలోని స్వయంభు లింగేశ్వరాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం శివాలయంలోని లింగానికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. అనంతరం అర్చకులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందచేశారు.

- శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి..:

పాలకుర్తి మండలకేంద్రంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పాలకుర్తి ప్రముఖ పుణ్యక్షేత్రమైన స్వయంభూ శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఉదయం నుంచే శివనామస్మరణతో మారుమోగు తుంది. ఐదురోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగే ఈ జాతర సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఈవో లక్ష్మీప్రసన్న వారికి నూతన వస్త్రాలను అందచేశారు. ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగన్న, మాజీ మార్కెట్‌చైర్మన్ ఎర్రబెల్లి రాఘువరావు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం

తరిగొప్పుల, మార్చి8 ప్రభాతవార్త :



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తరిగొప్పుల మండలకేంద్రంలోని స్థానిక శంభులింగేశ్వరస్వామి దేవాలయాన్ని పలురకాల విద్యుద్ధీపాల అలంకరణలో సుందరంగా తీర్చిదిద్దారు. ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, సాయంకాలం వేళ శ్రీ శివపార్వతుల కళ్యాణోత్సవం అత్యంత కన్నుల పండువగా ఘనంగా నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని శివపార్వతుల కళ్యాణాన్ని వీక్షించారు. అనంతరం శివపార్వతులను గ్రామంలోని పురవీధులలో భజనలతో ఊరేగింపు తీస్తు భక్తులు అందరికి దర్శన భాగ్యం కల్పించారు. గ్రామ పురోహితులు చెప్పెల సతీష్‌శర్మ, సోమేశ్వర శర్మ, ఆలయ పూజారి బృంగి శివాజీ భక్తులు పాల్గొన్నారు.

## శివనామ స్మరణతో మార్మోగిన సిద్దులగుట్ట

**- అంగరంగై వైభవంగా బ్రహ్మోత్సవాలు**



బచ్చన్నపేట, మార్చి8 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలం కొడ్వటూరు గ్రామంలోని శ్రీ స్వయంభు సిద్దేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మూడవ రోజు శుక్రవారం ప్రధాన పూజారులు దేవస్థాన ప్రాంగణంలో పూజలు నిర్వహించి హోమం కాల్చారు. అధికారులు అధికసంఖ్యలో హాజరయ్యారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం వరకు భక్తులతో దేవస్థాన ప్రాంగణమంతా కిటకిటలాడింది. జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సమక్షంలో దేవాలయం నుంచి శివపార్వతుల విగ్రహాలను కళ్యాణ మండపానికి తీసుకెళ్లగా దేవస్థాన ఆవరణలో వేదపండితులచే వేదమంత్రాల మధ్య ఘనంగా శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాల్లో ఆలయ కమిటీ చైర్మన్ గాలికృష్ణ, ఈవో చిందం వంశీ, ప్రధాన పూజారి ఓం నమశ్శివాయ, ఏసీపీ దామోదర్‌రెడ్డి, సీఐ సాయిరమణ, బచ్చన్నపేట ఎస్ఐ కె.సతీష్, నర్మెట ఎస్ఐ శ్రీకాంత్, తరిగొప్పుల ఎస్ఐ శ్వేత భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షించారు. సిద్దులగుట్టపై రెండు గుండాలు పాలగుండం రామగుండంలో భక్తులు స్నానాలు ఆచరించారు. దేవాలయ ప్రాంగణం కింద కోడెను కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. మండల ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది కొడ్వటూరు సిద్దేశ్వర బ్రహ్మోత్సవాల సందర్భంగా వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్ఐ సతీష్ పోలీస్ బందోబస్తు నిర్వహించారు. రాత్రిసమయంలో ఆలయంలో గడిపే భక్తుల సౌకర్యార్థం ఒగ్గుకథలు, గొల్లసుద్దులు, బుర్రకథలు ఉంటాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు కరుణాకర్‌రెడ్డి, హరికుమార్, కనకయ్య, శివరాములు, సత్యనారాయణ, కళ్యాణి, రాజు, భూపాల్‌రెడ్డి, సిద్దిరాములు, బాల్‌రెడ్డి, క్రాంతికుమార్, బుచ్చిరెడ్డి, నరేష్ పాల్గొన్నారు.

## పట్టణంలోని శివాలయాలలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

జనగామ టౌన్, మార్చి8 ప్రభాతవార్త :



జనగామ పట్టణంలోని శివాలయాలలో మహాశివరాత్రి వేడుకలను ఆయా ఆలయాల అర్చకులు, వేదపండితులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జనగామ పట్టణంలోని పోలీస్‌స్టేషన్ సమీపంలోని శివాలయంలో ఆలయ అర్చకులు నటరాజ్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యల స్వామివారి దర్శనార్థం వేకువజామునుంచే భక్తులు బారులు తీరారు. ఈసందర్భంగా స్వామివారికి పూలు, పండ్లు, బిల్వపత్రాలను భక్తిశ్రద్ధలతో భక్తులు స్వామివారికి సమర్పించి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం వేళ శివపార్వతుల కళ్యాణాన్ని ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా ఉప్పలమ్మ గుడి పక్కనగల శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఆలయ అర్చకులు వారణాసి పవన్‌శర్మ ఆధ్వర్యంలో విశేషంగా అభిషేకాల అనంతరం భవానీ శంకరస్వామి అలంకరణలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే గుండ్లగడ్డ ఉమామహేశ్వర గుడిలో పరమేశ్వరుడికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జాగారం, ఉపవాసం చేసే వారికోసం ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు. ఆయా దేవాలయాలలో ఆలయ కమిటీ సభ్యులు సాయంకాలం శివపార్వ తుల కళ్యాణం నిర్వహించారు. ఈ కళ్యాణంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని కనులారా వీక్షించారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శివాలయాలలో ప్రాంగణాలు హర హర మహదేవ శంభో శంకర అంటూ భగవంతుని నామస్మరణంతో మారుమోగింది. ఉమామహేశ్వర ఆలయంలో ఆలయ అర్చకులు రాజేష్‌భార్గవ్, కమిటీ సభ్యులు రఘు, డి.శ్రీనివాస్, ప్రభాకర్, శ్రీకాంత్, ఆనంద్, రాజు, వినయ్, విగ్నేష్, చారి, తదితరులు పాల్గొన్నారు.



## కోతులతో భయబ్రాంతుల్లో ప్రజలు

**-సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని వేడుకోలు**

బచ్చన్నపేట, మార్చి8 ప్రభాతవార్త :



బచ్చన్నపేట మండలంలో కోతులు స్వైరవిహారం చేస్తుండడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. యధేచనచగా చెట్లను నరికివేస్తుండడంతో వాటికి ఆహారంతోపాటు నీడలేక జనంలోకి వస్తున్నాయి. అటవీ ప్రాంతాలకే పరిమితమైన వానరాలు ప్రస్తుతం నరగామాల మీద పడి భీభత్సం సృష్టిస్తుండడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. పంటలను పాడుచేస్తుండడంతోపాటు ఇండ్లలోకి చేరి ఇల్లు గుల్లచేస్తుండడంతో నానా తంటాలు పడాల్సి వస్తుందని మొత్తుకుంటున్నారు. వరిచేలు పొట్టదశలో ఉండగా ఈనెలను బయటకు లాగి తింటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ బావులవద్ద ఏ పంట వేయాలన్నా కూడా కోతులతో జంకే పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు. పెంకుటిళ్ల కలిగినవారి పరిస్థితి మరీ అధ్వాన్నంగా తయారైందని, పెంకులు తొలగించి నానా భీభత్సం చేస్తుండడంతో సరిచేయడానికి వేలకు వేలు ఖర్చు అవుతున్న పరిస్థితి నెలకొందని ఇండ్ల యజమానులు వాపోతు న్నారు. అలాగే ఇండ్లలోకి చొరబడిన వానాలను వెళ్లగొట్టే ప్రయత్నంలో అవి తిరిగి ప్రజల మీదకు ఎదురుదాడులు చేస్తుండ౦డంతో గాయాల పాలవుతు ఆస్పత్రుల చుట్టు తిరగాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కోతుల బెడద నుంచి తమను రక్షించేందుకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టా లని మండల ప్రజలు కోరుతున్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

రఘునాథపల్లి, మార్చి8 ప్రభాతవార్త :

లయన్స్‌క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి చార్టర్ అధ్యక్షుడు లయన్ మర్కాల యాదిరెడ్డి జన్మదినం సందర్భంగా జనగామలోని మాతాశిశు సంక్షేమ ఆరోగ్యకేంద్రంలో మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం ద్వారా సుమారు 200 మందికి అన్నదానం చేశారు. అలాగే ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా రఘునాథపల్లి గ్రామపంచాయతీ మహిళా పారిశుధ్య కార్మికులను, సిబ్బందిని సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు. అలాగే ప్రతీ సంవత్సరం విజన్‌యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శివరాత్రి క్రికెట్ పోటీలకు గాను విజేతలకు అందచేసే నగదు పారితోషికం రూ.15వేలు ను యాదిరెడ్డి బావ స్వర్గీయ మినుముల యాదవరెడ్డి స్మారకార్థం అందచేశారు. ఈవిధంగా పలు సేవా కార్యక్రమాలను లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి వారు నిర్వహించారు. కార్యక్రమ చర్మన్ లయన్ మర్కాల యాదిరెడ్డి, క్లబ్ అధ్యక్షులు శంకర్‌రెడ్డి, పూర్వ జోన్ చైర్మన్ గంధ్ర శ్రీకాంత్, పూర్వ అధ్యక్షులు ఉపేందర్, లక్ష్మణ్, అనిల్‌కుమార్, తాటి రవికుమార్, కృష్ణకుమార్, రహీమ్, ముదిరాజ్, అశోక్, రాజు, ప్రవీణ్, నవీన్, కడారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం

నర్సంపేట, మార్చి 8, ప్రభాతవార్త

బాలాజీ విద్యాసంస్థల్లో భాగమైన అక్షర ద స్కూల్ మరియు బిట్స్‌లో అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురష్కరించుకొని శుక్రవారం విద్యార్థుల తల్లులకు వివిధ రకాల ఆటలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బాలాజీ విద్యాసంస్థల జాయింట్ సెక్రెటరీ డాక్టర్ దుష్యంత్ రెడ్డి హాజరై మాట్లాడుతూ నేడు మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా వారికి మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాని అన్నారు. నేడు మహిళలు అన్ని రంగాలలో సమాన హక్కుల గౌరవం లభిస్తుందని దీనిని స్ఫూర్తిగా తీసుకొని వారు మరింత ముందుకు సాగాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లులకు వివిధ రకాల ఆటలు నిర్వహించి అందులో గెలుపొందిన వారికి బహుమతులు అంజేశారు. ఈ కార్యక్రమంలో బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, ట్రెజరర్ డాక్టర్ ఏ. వనజ, ప్రిన్సిపాల్ జ్యోతి, సెక్రెటరి డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి, బాలాజీ టెక్నోస్కూల్ ప్రిన్సిపాల్ పి. రాజేంద్రప్రసాద్ రెడ్డి, సిఎవో సురేష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు చెన్నారావుపేటలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని ఈ మేరకు చెన్నారావుపేటలోని ఆశా జ్యోతి మండల



సమాఖ్య ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించగా ఏపిఎం ఈశ్వర్, ముఖ్య అతిథిగా పాల్గొని మహిళా అధికారులకు సిబ్బంది సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ రజిని, గ్రామ సంఘ అధ్యక్షులు యాట శ్రావణి, హంస స్వప్న, లక్ష్మి, మమత, సమాఖ్య అధ్యక్షురాలు హైమ, వివిధ సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

**అక్కల్‌చెడలో....**

మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి తూటి పావని ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. అనంతరం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మహిళా కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షురాలు చిలుక రామక్క, రహిమున్నీ సాబేగం, ఈర్ల అనూష, పెద్దమ్మల విజయ, బోనగిరి దేవేంద్ర, ఒంటరి ఉపేంద్ర, పడిదెం కల, దోని స్వప్న, జీవిత తదితరులు పాల్గొన్నారు.

**సిద్దార్థ గురుకులంలో....**

కాగా సిద్దార్థ గురుకులంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థల చైర్మన్ కంది విజయగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు జున్నుతుల కవిత, నామాల సృజన, కొండపర్తి దివ్యజ్యోతి, దొంతి స్రవంతి, కుండె రోజారాణి, స్వప్న, దామెర గీత, శ్రావణి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో :** జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నెక్కొండ మండల కేంద్రంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ మండల అధ్యక్షురాలు కనుకుల దేవపాల అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా అధ్యక్షురాలు పాలక కవిత విచ్చేసి ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ జెండా ఆవిష్కరణ చేసి మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌తో పాటు అన్ని రంగాల్లో పురుషులతో సమానమైనటువంటి హక్కులను కల్పించాలని ఆమె ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. భారతదేశ రాజ్యాంగంలో కల్పించినటువంటి హక్కులను అడిగితేనే ఈరోజుల్లో మహిళలను చిన్న చూపు చూస్తూ వంటింటి బానిసలు చేస్తున్న మనువాద విష సంస్కృతి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన కాలం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు విక్టోరియా, సుమలత, సింగం వెంకటలక్ష్మి చెక్క సరిత, దబ్బుట రవళి, దూలం రజిత, కనుకుల సుగుణ, గౌరారపు నీలమ్మ, గౌరారపు సౌజన్య, కనుకుల రాజమ్మ, కనుకుల రమ, భూపెల్లి కనకమ్మ, కనుకుల సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.




నర్సంపేట
చెన్నారావుపేట
దుగ్గొండి
నెక్కొండ

## గ్రామీణ యువకులకు క్రికెట్ క్రీడా కిట్టుని అందించిన (డిఆర్ఆర్) చారిటబుల్ ట్రస్ట్

నర్సంపేట, మార్చి 8, ప్రభాతవార్త



నర్సంపేట మండల కేంద్రం దాసరపల్లి గ్రామానికి చెందిన కీ, శే. దాసరి సాంబరెడ్డి (బిఏ) జ్ఞాపకార్థం డిఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్యవస్థాపకుల ఆదేశాల మేరకు సేవా కార్యక్రమంలో భాగంగా నర్సంపేట మండలంలోని గల కమ్మపల్లి, బాంజీపేట, చంద్రయ్యపల్లి తదితర గ్రామాల యువకులకు క్రికెట్ క్రీడా కిట్టును ఇవ్వడం జరిగింది. అనంతరం ట్రస్ట్ వ్యవస్థాపకులు దాసరి రాజిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువకులకు క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో తోడ్పడాయని అన్నారు. భవిష్యత్తులో ప్రతి గ్రామానికి డిఆర్ఆర్ చారిటబుల ట్రస్ట్ తరపున మరిన్ని సేవా కార్యక్రమాలు వైద్యానికి సంబంధించినవి ఉంటాయని తెలిపారు.

## క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు

దుగ్గొండి, మార్చి 8, ప్రభాతవార్త



విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతే ఉత్తమ ఫలితాలు వస్తాయని ఎబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ అన్నారు. మండలంలోని మల్లంపల్లి కస్తూర్బాగాంధీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఎన్ఆర్ఐ శానబోయిన రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం పదవ తరగతి విద్యార్థులకు ఫాడ్స్ పెన్నులు, స్కేల్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు జన్మించిన తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు వచ్చే విధంగా 10 జీపీఏ వచ్చే విధంగా నిరంతరం శ్రమించాలన్నారు. విద్యార్థులు పరీక్ష సెంటర్‌కు ప్రశాంత వాతావరణంలో వెళ్లి పరీక్షలు రాయాలన్నారు. ప్రిన్సిపాల్ మంజుల, పొగాకు బాలకృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామి పథకం సామాజిక తనిఖీపై సమావేశం

దుగ్గొండి, మార్చి 8, ప్రభాతవార్త



జాతీయ గ్రామీణ ఉపాధిహామి పతకం సామాజిక తనిఖీ బృందంతో సామాజిక తనిఖిపై అవగాహన సదస్సు జరిగింది. మండల కేంద్రంలో రైతు వేదికలో తనిఖీ బృందంతో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఆర్‌పీ రాజశేఖర్ మాట్లాడుతూ 1-4-2022 నుండి 31-3-2023 వరకు 4 కోట్ల 98 లక్షల ఉపాధిహామి పనులు జరిగాయన్నారు. గ్రామాలకు సామాజిక తనిఖీ బృందాలు వెళ్లారన్నారు. సామాజికి బృందాలు ఉపాధి పనులు చేసిన వారి ఇంటికి వెళ్లి పనుల వివరాలు తెలుసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీధర్‌గౌడ్, డీఆర్‌పి సునిత, నవత, అపర్ణ, ఏపీవో శ్రీనివాస్, ఈసీ రాజు, టీఏలు సమ్మయ్య, రాజు, పంచాయతీ కార్యదర్శి ఎఫ్ఏలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

దుగ్గొండి, మార్చి 8, ప్రభాతవార్త

మండల కేంద్రం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తులు ఉన్నందున విద్యుత్ సరఫరాకు శనివారం అంతరాయం ఉంటుందని దుగ్గొండి విద్యుత్ ఏఈ రాంమూర్తి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తులు చేస్తున్నందున ఉదయం 8.30 గంటల నుండి మధాయహ్నాం 12గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందన్నారు. రేకంపల్లి, తొగర్రాయి, సబ్‌స్టేషన్లో విద్యుత్ మరమ్మత్తులు ఉన్నందున విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ రామకృష్ణ అన్నారు.

## ఆ భూములకు లేఔట్ అనుమతి లేదు

### -హెచ్చరిక బోర్డులు పెట్టిన గ్రామపంచాయతీ అధికారులు

నర్సంపేట, మార్చి 8, ప్రభాతవార్త




మండలంలోని రామవరం గ్రామశివారు భూమిలో కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఫ్లాట్లుగా చేసి లేఔట్ అనుమతి ఉందంటూ ప్రచారం చేయడం సరికాదని గ్రామ పంచాయతీ సిబ్బంది తెలిపారు. ఓ రియల్ ఎస్టేట్ గ్యాంగ్ రామవరం గ్రామ శివారు శివానీ ప్రైవేటు స్కూల్ వెనుకాల సుమారు నాలుగు ఎకరాల వ్యవసాయ భూమి కొనుగోలు చేసి చుట్టు ఫినీషింగ్ చేశారు. ఇట్టి భూములకు లేఔట్ అనుమతి ఉందంటూ ఫ్లాట్లు విక్రయించబడుతాయని బోర్డులు పెట్టి ప్రచారం చేస్తున్నారు. ఇట్టి విషయమై రెండు రోజుల క్రితం వార్తా పత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన గ్రామపంచాయతీ సిబ్బంది రామవరం రెవిన్యూ గ్రామ పరిధిలో వ్యవసాయ భూమి ఫ్లాట్లుగా విక్రయించి అమ్ముకోవడానికి లే ఔట్లు లేవని గ్రామ ప్రజలు ఫ్లాట్ల కొనుగోలు దారులు ఇలాంటి భూములను కొనుగోలు చేయకూడదని హెచ్చరిక బోర్డులు పెట్టారు. ఇదిలా ఉండగా రియల్ ఎస్టేట్ గ్యాంగ్ మాత్రం దర్జాగా తమ పనులు తాము చేసుకుంటూ అన్ని అనుమతులు పొందామంటూ కొనుగోలు దారులను మోసం చేయాలని చూస్తున్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది సలహా మేరకు ఇలాంటి ప్లాట్లను కొనుగోలు చేస్తే భవిష్యత్‌లో ఇబ్బంది పడాల్సి వస్తుందని తెలియజేశారు.

## ప్రజ్ఞ మరియు సంస్కార వికాస్‌పై అవగాహన సదస్సు క్విజ్ పోటీలు

నర్సంపేట, మార్చి 8, ప్రభాతవార్త

శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి వారి మంగళాశాశనాలతో శుక్రవారం స్థానిక నర్సంపేట మదర్స్ ల్యాండ్ స్కూల్‌లో 8, 9 తరగతులకు వికాస తరంగిణి నర్సంపేట శాఖ వారి ఆధ్వర్యంలో ప్రజ్ఞ, సంస్కార వికాసపై అవగాహన సదస్సు మరియు క్విజ్ పోటీలు నిర్వహించారు. 8, 9విద్యార్థిని విద్యార్థులు 6 గ్రూపులుగా 46 మంది పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రజ్ఞ కో ఆర్డినేటర్ ఎం. వి. కృష్ణా రావు ప్రశ్నలు అడిగగా, సంస్కార్ బాధ్యులు రంగనాథ స్వామి మార్కుల జాబితాలో ఉండి, యువ వికాస్ రాజశేఖర్, ఆర్థిక బాధ్యులు శ్రీధర్ పాల్గొన్నారు. గెలుపొందిన వారికి పాఠశాల కరస్పాండెంట్ పాసికంటి రమేష్, శ్రీనివాస్‌రావు, కిరణ్, క్లాస్ టీచర్స్ విద్యార్థులతో పాల్గొని ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రోత్సహక బహుమతులు అందరికి ఆధ్యాత్మిక గ్రంధాలను అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు పరీక్షల్లో ఉన్నత శ్రేణి గ్రేడ్ కోసం అవగాహన సదస్సు ఈ నెల ఆదివారం 10వ తేదీన వికాస తరంగిణి వారు నిర్వహిస్తున్నారని ఇట్టి ఆధ్యాత్మిక సదస్సుకు అందరూ హాజరు కావాలని కోరారు. చివరగా రంగనాథ్ స్వామి విద్యార్థులచే జై శ్రీమన్నారాయణ, శ్రీమతే రామానుజాయ నమ: జై శ్రీరామ్ అని భజన పారాయణ చేయించారు. పిల్లల్లో భక్తి భావం మంచి నడవడిక ఉపయోగపడ్డాయని ఆదివారం అందరూ పాల్గొనాలని చెప్పి కార్యక్రమం ముగింపు చేశారు.



# శివనామ స్మరణతో మార్మోగిన శివాలయాలు

**-బోర్నపల్లి గట్టు మల్లన్న**

**దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు**

*టేకుమట్ల, మార్చి 08, ప్రభాతవార్త*

శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని బోర్నపల్లి గ్రామంలోని గుట్ట పై ఉన్న గట్టు మల్లిఖార్జున స్వామి సన్నిధిలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు, గణపురం జెడ్పిటిసి సభ్యురాలు గండ్ర పద్మ గుట్టపై పట్నాలు బోనాలతో మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం మండలంలోని వెలిశాల రాఘవరెడ్డిపేట శివాలయంలో దంపతులు ప్రత్యేక పూజాలు నిర్వహించారు. అనంతరం వారు మట్లాడుతూ బోలా శంకరుని కర్ణ కటాక్షలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురోగ్యాలతో అష్టైశ్వర్యాలతో విరాసిల్లుతూ ఉండాలని శివరాత్రి పర్వదినం సందర్భంగా



భగవంతున్ని వేడుకున్నారు. మండలంలోని శివ, శైవ క్షేత్రాల్లో రామాలయంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రజలందరూ శివ నామస్మరణ చేస్తూ దేవాలయ ప్రాంతాలను మారుమోగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాదర్ల అశోక్, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి వైనాల రవీందర్, కాంగ్రెస్ పార్ట్ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండ శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, చిట్యాల ఉమ్మడి మండల వైస్ ఎంపిపి సట్ల కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు పెరుమాళ్ళ క్రాంతి గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తోట గట్టయ్య, కత్తి సంపత్‌గౌడ్, లింగంపల్లి కిరణ్ రావు ఆరేపల్లి మాజీ సర్పంచ్ గజ్జి సుజాత రమేష్, వెల్లంపల్లి మాజీ ఉప సర్పంచ్ కూర వెంకటరాజిరెడ్డి రాఘవపూర్ మాజీ సర్పంచ్ నందికొండ శోభారాణి మహిపాల్‌రెడ్డి, వెలిశాల మాజీ సర్పంచ్ చింతలపల్లి విజయ స్వామి రావు, రాఘవరెడ్డిపేట మాజీ సర్పంచ్ వంగ శ్రీలత కుమరస్వామి చదువు మధుర మహేందర్‌రెడ్డి, గుమ్మడవెల్లి గ్రామ మాజీ వార్డు మెంబర్ ఆకినపల్లి హరీష్, ఆయా గ్రామాల ఆలయాల అభివృద్ధి కమీటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్దలతో కంఠమహేశ్వరునికి బోనాలెత్తిన గౌడసంఘం

*గార్ల, మార్చి8 ప్రభాతవార్త:*

గౌడకులస్తులు ఇంటిల్లిపాది భక్తి శ్రద్దలతో కొలిచే ఆరాధ్య కులదైవమైన శ్రీకంఠమహేశ్వరుడు (కాటమయ్య)కి మండల కేంద్రంలోని గౌడకులస్తులు శుక్రవారం సాయంత్రం భక్తి శ్రద్దలతో వైభవంగా బోనాలు సమర్పించారు. ప్రతియేటా మహ శివరాత్రి పర్వధినాన్ని పురస్కరించుకొని గౌడకులస్థుల సంఘం ఆద్వర్యంలో ప్రతి ఇంటి నుండి బోనాలు సమర్పించడ ం ఆనవాయితీ. మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయం సమీపంలొ గల ఆలయంలో కంఠమహేశ్వరునికి గౌడసంఘం ఆద్వర్యంలో బోనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉదయం కంఠమహేశ్వరస్వామి ఆలయంలో కందునూరి శ్రీనివాస్ సుజాత, తోడేటి శ్రీనివాస్ ఉమా



దంపతులు పీటలమీద కూర్చోని కంఠమహేశ్వరుడికి పట్టువస్త్రాలు, పసుపుకుంకుమ, గంధం, పూలు సమర్పించగా వేదపండితులు చల్లా రామశాస్త్రీ బృందంచే భక్తిశ్రద్దలతో రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు, కళ్యాణం నిర్వహించారు. సాయంత్రం ప్రతి ఇంటి నుండి మహిళలు బోనాలు నెత్తిన భూని మేళతాళాలు, డప్పు చప్పుడులు, పూనకాలతో పుర వీధుల గు ండా ఊరేగింపు బయలుదేరి బొడ్రాయితల్లిని దర్శించుకొని అచ్చటి నుండి కంఠమహేశ్వరస్వామి ఆలయానికి చేరుకొని ఘనంగా బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. తండ్రి శివయ్య ఇంటిల్లిపాది కుటుంబాలను, పాడి, పశుసంపద పచ్చగా ఉండేటట్లు, గ్రామాన్ని చల్లగా చూడాలని వేడుకున్నారు. ఈకార్యక్రమంలో తోడేటి శ్రీనివాస్, కత్తిసత్యం, తోడేటి సత్యనారాయణ, కందునూరి శ్రీనివాస్, తాళ్ళపల్లి కృష్ణగౌడ్, కందునూరి ఈశ్వరలింగం, విజయరాముడు, బూర్ణరాము, గన్నెబోయిన రాజుగౌడ్, తోడేటి కోటేష్, మండా వెంకన్నగౌడ్, కొత్తకొండ కుమారస్వామి, మండా రవిగౌడ్, నాగరాజు, నలమాస ఉప్పలయ్య, కత్తిదుర్గారావు, అధిక సంఖ్యలో మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శ్రీఅన్నపూర్ణాదేవి సమేత శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి కళ్యాణం

*గార్ల, మార్చి8 ప్రభాతవార్త:*

మండల పరిధి మండల కేంద్రం నుండి అప్పసముద్రం కట్టమీదుగా ఒక్కటిన్నర కీ.మి దూరంలో గల రాజ్యతండా(చాంప్లతండా) గ్రామంలో స్వయంభూగా వెలసిన శ్రీఅన్న పూర్ణాదేవి సమేత శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో వేదపండితుల మంత్రోత్స రణాలు, సన్నాయిమేళతాళాలతో శివపార్వతుల కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. ప్రాణప్రతిష్ట, ఆలయనిర్మాణం చేసుకొని గత మూడు సంవత్స రాలుగా మహశివరాత్రి పర్వదినం పురష్కరించుకొని ఆలయంలో కళ్యాణం జరిపించడం ఆయవాయితీగా వస్తుందని ఆలయ పూజారి డి.శ్రీనివాస్ తెలిపారు. తెల్లవారుజాము





4.30గం.ల నుండి స్వామివారి ఆలయంలో వేదపండితులు చల్లా రామశాస్త్రీ బృందం భక్తులచే ఏకాదశి మహన్యస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం శ్రీఅన్నపూర్ణాదేవి సమేత శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి ఉత్స వవిగ్రహాలను పసుపు కుంకుమ, గంధం సమర్పించి పూలమాలలతో ఘనంగా అలంకరించి పూలతో అలంకరించిన కళ్యాణ మండపంలోకి వేదమంత్రో త్స రణ, సన్నాయి మేళతాళాలు, భక్తుల శివనామస్మరణాల నడుమ వేంచేపుచేశారు. భక్తులు హట్కర్ నాగేశ్వరరావు వసంత, రాంకోటి భద్రమ్మ, వెంకటేశ్వర్లు హేమలత దంపతులు స్వామివారి అమ్మవారలకు పట్టువస్త్రాలు సమర్పించి పీటల మీదకూర్చోగా వేదపండితులు వేదమంత్రోత్స రణ, సన్నాయి మేళతాళాలతో కళ్యాణతంతు నిర్వహించారు. హరహర మహదేవ శంభోశంకర భక్తుల నామస్మరణాలతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. అనంతరం గ్రామంలోని పురవీధుల గుండా స్వామివారి అమ్మవారలను పల్లకీసేవ శోభయాత్ర నిర్వహించారు. భక్తులు కళ్యాణం కమనీయంగా తిలకించి తీర్థప్రసాదం అన్నదానం స్వీకరించారు. సాయంత్రం ఆలయంలో నందిశ్వరుడికి పంచామృతాలతో భక్తిశ్రద్దలతో అభిషేకం నిర్వహించారు. ఈకార్యక్రమంలో లష్కర్ శాంతి, శంకర్ స్వాతి, మదన్‌లాల్ మౌనిక, అమర్స ఇంగ్ కాంతి, శ్రీకాంత్ జానకీ, జయంతి, వందన, సరోజ, మూడ్‌నందు, కట్టారమేష్ మాధురి, ఉమా, నాగజ్యోతి, ఎడవల్లి ఉపేందర్ నవత, గజ్జి రామయ్య, శ్రీనివాస్, సునిత, మాలోత్ శివ, మోకాళ్ళ రాంచంద్రు, తదితరులున్నారు.

**జయశంకర్ వార్త**

**భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు**

# పరకాలకు పట్టిన పదేండ్ల శని...!

**-డ్రైనేజీఈలు... అంతర్గత రోడ్లు**

**-పూడుకుపోయిన సైడు కాల్వలు**

**-ముసుకుపోయిన రహదారులు**

*పరకాల- ప్రభాతవార్త*



పరకాల పురపాలక సంఘం పరిధిలో పారిశుద్య వ్యవస్థ అధ్వాన్నంగా మారింది. పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో డ్రైనేజీలు గానీ, అంతర్గత రహదారులు గానీ, పునరుద్దరించబడలేదు. అసమర్ధ బిఆర్ఎస్ కౌన్సిలర్ వల్ల ఆయా వాడల్లో మరమ్మత్తు చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు. మూసుకుపోయిన డ్రైనేజీలతో ప్రతి ఇంటి మందు ఒక మురికి గుంట అక్కడ దోమల పంట. కౌన్సిలర్ ఇంటి ముందు ఉన్న సైడ్ కాల్వల పూర్తిగా కూడిపోయిన మరమ్మత్తు చర్యలు పదేళ్లుగా కరువు. ఈ పదేళ్ల కాలంలో పనిచేసిన ఇద్దరు కమీషనర్ బిఆర్ఎస్ పాలకుల చేతిలో తోలు బొమ్మలుగానే వ్యవహరించడం గమనార్హం. వారి దృష్టికి లోతట్టు ప్రాంత వాసులు డ్రైనేజి అంతర్గత రోడ్ల విషయాన్ని తీసుకువెళ్లిన తట్టెడు మట్టి పోసిన దాఖలాలు లేవు. ఆ లోతట్టు ప్రాంతాలలో ఆరు నెలల పాటు సరస్సును తలపించేలా నీటి మడుగు నిలిచి ఉంటుంది. దాంట్లో తుంగ మొలచి రహదారిని మూసి వస్తుంది. అయినా పురపాలకులకు చెప్పినప్పటికి చర్యలు శన్యం పారిశుద్య పర్యవేక్షణకు నియమించిన సఫాయి జవాన్లు వాటిని పరిష్కరించాల్సి ఉండగా వాటిని పట్టించుకోరు. కొత్తగా ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన వారి వద్దకు వెళ్లి బెదిరించి మామూళ్లు దండుకోవడం వారి విధి నిర్వాహణ నాలాలపై ఇల్లు కట్టుకోవాలంటే అసాధ్యమే. అక్రమార్కులు. నిర్మించుకోవాలంటే సున్నిత పరిష్కారమే ఇప్పటికైనా నాలాల పునరుద్దరణతో పాటు, పరకాలలో లోతట్టు ప్రాంతాలలో డ్రైనేజి వ్యవస్థ. అంతర్గత రోడ్ల నిర్మాణం ప్రధానంగా చేపట్టాల్సి ఉందని స్థానికులు కోరుతున్నారు. ఎమ్మెల్యే సారు. జర పరకాల పురపాలకంపై దృష్టి సారించారు.

# మహాశివరాత్రి సందర్భంగా వరంగల్‌లోని ఆకారపు ఆలయంలో ప్రత్యేక పూజలు

*ప్రభాతవార్త-కరీమాబాద్:*



మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం వరంగల్‌లోని ఆకారపు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి పండ్ల పంపిణీ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ప్రదీప్ రావు పాల్గొన్నారు.

# మృత్యువుతో పోరాడుతున్న వీరన్న

**-రేక్కాడితే గాని డొక్కాడని కుటుంబ అతనిది**

**-విద్యుదాఘాతంతో రోడ్డున పడ్డ వీరన్న కుటుంబం**

**-ఆదుకోవాలంటున్న కుటుంబ సభ్యులు**

మహబూబాబాద్,మార్చి8,ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లాలోని చిన్నగూడూరు మండలం జయ్యారం గ్రామానికి చెందిన గునిగంటి వీరన్న బ్రతుకు దెరువు కోసం హైద్రాబాద్‌లోని కిసర మండలం యాదగిరిపల్లి గ్రామానికి వలస వెళ్లాడు. అక్కడ తన కుల వృత్తి రిత్యా గీత కార్మికుడు కావడంతో లో నివసిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన ఒ వ్యక్తి వద్ద నెలవారి జీతానికి కల్లుగీసేందుకు పనికి కుదిరాడు. ప్రతి రోజు గీత కార్మికుడు తాటిచెట్టుపైకి మూడు సార్లు పైకి ఎక్కి కిందకు దిగుతూ ప్రాణాన్ని అరచేతిలో పెట్టుకొని వృత్తిని కొనసాగించేవాడు. దీనిలో భాగంగా గత నెల 19వ తేదీన రోజువారి మాదిరిగానే ఆ రోజు తాటిచెట్టు ఎక్కి పచ్చి తాటి కమ్మలు కొట్టే ప్రయత్నంలో ప్రక్కనే ఉన్న విద్యుత్ లైన్ ఉండడంతో తాటిమట్ట విద్యుత్ తీగలకు తాకగా వీరన్నకు విద్యుత్ షాక్ తగిలి చెట్టుపై వేలాడాడు. చుట్టూప్రక్కల వారు గమనించి వెంటనే ట్రాన్స్‌ఫారం ఆఫ్ చేశారు. వెంటనే తోటి కార్మికులు అతన్ని కిందకు దించగా అతని శరీరంలో అరికాల్లు, చేతులు పూర్తిగా కాలిపోవడంతో వెంటనే చికిత్స నిమిత్తం స్థానిక మౌలాలిలోనే తులసి ఆసుపత్రికి తరలించారు. చికిత్స చేస్తున్న వైద్యులు వీరన్న చేతిబాగం పూర్తిగా కాలిపోవడంతో అతని ఎడమ చేతిని తీసివేశారు. దీంతో అతని కుటుంబం ఒక్కసారిగా రోడ్డున పడింది. ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితిలో పడింది. అతనికి బార్య, ఇద్దరు



పిల్లలు ఉన్నారు. తన స్వంత గ్రామం అయిన జయ్యారంలో గుంట భూమి కూడా లేకపోవడం, కనీసం ఉండడానికి సరైన ఇల్లు కూడా లేదు. వీరన్న చావుబ్రతుకుల మద్య కొట్టుమిట్టాడుతుండడంతో వైద్య చికిత్స నిమిత్తం అధిక భారం కావడంతో తన కుటుంబానికి ఎవరైనా దాతలు సహాయం చేయాలని వారు కోరుతున్నారు. వీరన్న త్వరగా కొలుకోని రావాలని స్నేహితులు, బంధుమిత్రులు, గ్రామస్థులు కోరుకుంటున్నారు. మీరు ఎందరికో ఎన్నో సహాయాలు చేస్తుంటారు అందులో భాగంగా వీరన్న కూడా ఒకరు అనుకొని తన కుటుంబానికి సహాయం చేయాలని వారి కుటుంబ సభ్యులు ప్రార్ధిస్తున్నారు. మనం చేసే చిన్న సహాయం అతని కుటుంబానికి కొండంత అండగా నిలుస్తుంది. సహాయం చేసేవారు ఫోన్ పే నెంబర్: 9010131684 గునిగంటి వెంకన్న నెంబర్‌కు చేయగలరు.




మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

మహబూబాబాద్

మరిపెడ

కురవి

గార్ల


## మహాశివరాత్రి శివలింగ క్షీరాభిషేకం

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మార్చి8,ప్రభాతవార్త



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మున్సిపాలిటి పరిధిలోని ఈశ్వరియ విద్యాలయంలో శుక్రవారం ప్రజాపిత బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో శివలింగ క్షీరాభిషేకం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని భక్తులందరు శివలింగాన్ని దర్శించుకొని క్షీరాభాషేకం చేశారు. టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్, రూరల్ ఎస్సై వి.దీపిక రెడ్డిలు హాజరై శివలింగ క్షీరాభిషేకం చేశారు. అనంతరం బ్రహ్మకుమారి వారికి జ్ఞాపికలు అందజేశారు. దూర ప్రాంతానికి వెళ్లకుండా అందుబాటులో శివలింగ క్షీరాభిషేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ప్రజాపిత బ్రహ్మకుమారిని భక్తులు అభినందించారు.

## భక్తిశ్రద్దలతో మహశివరాత్రి పర్వదినం

గార్ల, మార్చి1 ప్రభాతవార్త:



మహశివ రాత్రి పర్వధినాన్ని పురస్కరించుకొని మండలంలోని శివుడి ఆలయాలు మంగళవారం తెల్లవారు జాము నుండియే ఆలయాలలో భక్తుల చేరుకొని దర్శించుకొని పూజలు జరిపించడంతో ఆలయాలు రద్దిగా మారాయి. హరహర మహదేవ శంభోశంకర భక్తుల నామస్మరణాలతో ఆలయాలు మారుమ్రోగాయి. మండల కేంద్రంలోని రామలింగేశ్వరస్వామి, భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మర్రిగూడెంలోని శివాలయంలో భక్తులు ప్రత్యేకపూజలు, మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలో కాకతీయుల కాలంలో గ్రామశివారులో నిర్మించిన అత్యంత సుందరమైన రాతిశిల్పాలతో చెక్కబడిన శ్రీత్రికూటేశ్వరాలయంలో మహశివ రాత్రి సందర్భంగా ఉదయం స్వామివారికి అభిషేకాలు నిర్వహించి పట్టువస్త్రాలు, పూల మాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి శివపార్వతులను వేదపండితులు వేదమంత్రాలు, సన్నాయి మేళతాళాల నడుమ ఆలయం ఆవరణంలో ఊరేగింపుగా చేసి కళ్యాణ మండపంలో అలంకరించి ప్రతి యేటా లాగే అత్యంత వైభవంగా శివపార్వతుల కళ్యాణం మహోత్సవం జరిపించారు. కళ్యాణానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలి కళ్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అన్నదానం: మండల పరిధిలోని పుల్లూరు గ్రామ శివారులోని శ్రీత్రికూటేశ్వరాలయంలో మహశివరాత్రి స్వామి వారి కళ్యాణం సందర్భంగా బుధవారం ఆలయావరణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు దాత జ్యోతిమెడికల్, జనరల్ స్టోర్ అధినేత రాము తెలిపారు.

## స్త్రీ శక్తిని మించిన శక్తిలేదు

**-డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్**

గార్ల, మార్చి8 ప్రభాతవార్త:



పోరాటాలు సాగించిన వీరనారి మనులు ఝాన్సిలక్ష్మీబాయి, రాణిరుద్రమదేవి, సమ్మక్క సారలమ్మ దేవతలు, చాకలి ఐలమ్మ సావిత్రిబాయి లాంటి వీరనారిమనులు ప్రాణాలను త్యాగం చేసిన మనదేశగడ్డపై స్త్రీ శక్తిని మించిన శక్తి లేదని గిరిజన లంబాడిల ఐక్యవేధిక రాష్ట్ర అద్యక్షులు, ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ సూచించారు. అంతర్జాతీయ మహిల్యా దినోత్సవం సందర్భంగా శుక్రవారం గార్ల, బయ్యారం మండలాలలోని ఆడపడుచులు, మహిళా ఉద్యోగులు, ఆశావర్కర్లు, అంగన్‌వాడిలు, టీచర్లు, పారిశుద్ద్య మహిళా కార్మికులు, గ్రామదీపికలు, సర్పంచ్‌లు, జడ్పిటిసి, ఎంపిటిసి మహిళలను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు మనోధైర్యమే శక్తిగా చేసుకొని ముందుకు సాగుతు అన్నిరంగాల్లో ముందుండాలని కోరారు. సమాజంలో స్త్రీ తోడ్పాటుతోనే దేశాభివృద్దిని సాధిస్తుందని మహిళలు ఎక్కడ గౌరవించి పూజింపబడుతారో అక్కడ దేవతులు కొలువై ఉంటారని, మహిళలను గౌరవించడం మన సాంప్రదాయమని, మహిళల రక్షణలో దేశంలో తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలబడుటకు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మహిళామనులు, తదితరులున్నారు.

## మూడు ఉద్యోగాలు సాధించిన పాపయ్యపేట యువకుడు

చెన్నారావుపేట, మార్చి 8, ప్రభాతవార్త



ఒకటి కాదు రెండు కాదు ఏకంగా మూడు ఉద్యోగాలు సాధించి ఓ యువకుడు ఆదర్శంగా నిలుస్తున్న సంఘటన మండలంలోని పాపయ్యపేట గ్రామంలో నెలకొంది. గ్రామానికి చెందిన తాళ్ల సతవతి– రాంరెడ్డి దంపతుల కుమరుడు తాళ్ల ప్రణీత్‌రెడ్డి గురుకుల ఉపాధ్యాయ నియామక పరీక్షకు హాజరయ్యారు. పాఠశాల కళాశాల స్థాయినుండే చదువుల్లో ప్రతిభ చాటుకునే ప్రణీత్‌రెడ్డి ఉద్యోగ నియమకంలో సైతం మరోసారి సత్తాచాటారు. ఇటీవల విడుదలైన గురుకుల ఉపాధ్యాయ పరీక్షా ఫలితాల్లో ఏకంగా యువకుడు టీజీటీ గురుకుల లెక్చరర్ పోస్టులకు ఎంపికైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో వీరి కుటుంబం 20 సంవత్సరాల క్రితం సిద్ధిపేటకు వెళ్లడం జరిగిందన్నారు. తాను ప్రైవేటుగా పనిచేస్తూనే తన కుమారుడి చదువులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూశామని వారు పేర్కొన్నారు. ఏకకాలంలో మూడు ఉద్యోగాలు సాధించడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే ఉద్యోగాలకు ఎంపికైన ప్రణీత్‌రెడ్డిని కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, గ్రామస్తులు అభినందించారు.

## కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పు అఘస్తేశ్వర స్వామి

**-నేటి నుండి మూడు రోజుల పాటు జాతర**

**-అన్ని ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ నిర్వహకులు**

మరిపెడ,మార్చి8,ప్రభాతవార్త



భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా వెలసిల్లుతున్న ఆగస్తేశ్వర స్వామి జాతర నేటితో ప్రారంభమై మూడు రోజుల పాటు జరుగుతుంది. శుక్రవారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామ శివారు గుట్టపై వెలసిన అగస్తేశ్వర స్వామిని మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని అందంగా అలంకరించారు. భక్తులు నియమ నిష్టలతో ఉపవాస దీక్ష, జాగారం చేసి శివున్ని దర్శించుకున్న వారికి ముక్తిని ప్రసాదించే భాగ్యం కలుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. జాతర సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. అగస్థేశ్వర మహర్షి మహాతపస్వి త్రేతాయుగంలో అఖండ భాతరదేశం పర్యటన చేస్తున్న కాలంలో అబ్బాయిపాలెం గ్రామ శివారు కొండపై స్వయంబు శివలింగాన్ని ప్రతిష్టించారు. శుక్రవారం మహాశివరాత్రి సందర్భంగా ఉదయం నాలుగు గంటల నుండే అభిషేకాలు ప్రారంభమై రాత్రి 8గంటల వరకు స్వామివారి కళ్యాణం జరుగుతుంది. శనివారం అభిషేకాలు అర్చనలు, పూజలు, ఆదివారం అర్చనలు, మొక్కుబడులు ఊరేగింపుతో అబ్బాయిపాలెం గర్భగుడికి చేరుటతో జాతర ముగుస్తుందని ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాద్ శర్మ తెలిపారు. ఈ శివాలయం ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట మూడు జిల్లాల ప్రధాన కూడలిలో ఉన్నందున విశేషమైన భక్తులు దర్శించుకుంటున్నారు. రాష్ట్ర నలుమూలల నుండి అధిక సంఖ్యలో వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని మౌళిక సదుపాయాలు ఆలయ నిర్వహకులు కల్పించారు.

## హక్కుల పరిరక్షణ కోసం మహిళలు ఐక్యంగా పోరాడాలి

గార్ల, మార్చి8 ప్రభాతవార్త:

తమ హక్కుల సాధన కోసం వాటి పరిరక్షణ కోసం మహిళలు ఐక్యంగా పోరాడి సాధించుకోవాలని జిల్లా ఐద్వ అద్యక్షురాలు కందునూరి కవిత అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతు దేశంలో మహిళలపై దాడులు పెరిగిపోతున్నాయని వాటిని అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నారన్నారు. మహిళా చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. తమ హక్కుల సాధనకోసం, హక్కు లను పరిరక్షించుకోవడం కోసం రాజీలేని పోరాటాలు చేయడమే మహిళల ముందున్న కర్తవ్యమని సూచించారు. అంతర్జాతీ మహిళా దినోత్సవం సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. మండల కార్యదర్శి అలవాల సత్యవతి, మల్లెల నాగమణి, నాయకురాలు లక్ష్మీ, కందునూరి సుజాత, ఝాన్సి, టి.పద్మ, కమల, విజయ, నాగమణి, తదితరులున్నారు.

# వైద్యాధికారిపై చర్యలేవి ?

## బర్త్‌డే వేడుకల వివాదంపై చర్యలు తీసుకోని వైనం చర్యలు లేకపోవడంపై ప్రజలు విస్మయం

తొర్రూరు,మార్చి 01,ప్రభాతవార్త

బర్త్ డే వేడుకలు ఇంట్లో జరుపుకుంటారు..కుటుంబ సభ్యులు,సన్నిహితుల మధ్య విందులు,వినోదాలతో సందడి చేస్తారు.ఇంట్లో జరగలిసిన ఈ తతంగమంతా ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగితే ఎలా ఉంటుంది.ఈ నెల 2న స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన డిప్యూటీ డిఎంహెచ్ఓ మురళిధర్ బర్త్ డే వేడుకలు వివాదాస్పదంగా మారాయి.ఈ సందర్భంగా జన్మదిన వేడుకల వ్యవహారాన్ని వార్త పత్రికలో బాహ్య ప్రపంచానికి చూపింది.దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టాలని ఆర్డిఓను ఆదేశించారు.ఈ వ్యవహారంలో ఆర్డిఓ నరసింహారావు,తహసిల్దార్ వినోద్‌కుమార్ ఇట్టి సంఘుణపై విచారణ చేపట్టి వైధ్యాధికారుల నుంచి వివరాలను సేకరించారు.ఈ ఘటన జరిగి నాలుగు రోజులు గడుస్తున్న నేటికి ఎలాంటి చర్యలు లేకపోవడంపై ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.ప్రజారోగ్యాన్ని పక్కన పెట్టి వ్యక్తిగత జన్మదిన వేడుకలు సాక్షాత్తు ప్రభుత్వ ఆసుపత్రులో జరుపుకున్న అధికారిపై చర్యలు తీసుకోకపోవడం ఏమిటని,రాజకీయ నాయకులతో ఉన్నతాధికారులకు చెప్పించుకుని తనకేమి కాదంటూ,తనను నెవ్వరు ఏమి చేయలేరని రీతిలో ఉండటంతోపాటు ఇంతవరకు అధికారులు ఏ చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు,వివిధ సంఘాలు ఉన్నతాధికారుల తీరుపై అన ుమాన ంతోపాటు,ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

–ఆర్‌డిఓ నరసింహారావు వివరణ....

ఇట్టి సంఘటనపై వార్త ప్రతినిధి ఆర్‌డిఓ నరసింహారావును వివరణ అడగగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఇటివల జరిగిన డిప్యూటీ డిఎంహెచ్ఓ జన్మదిన వేడుకలపై నివేదిక తయారు చేసి కలెక్టర్‌కు పంపినట్లు తెలిపారు.ఈ నివేదికలో జన్మదిన వేడుకలను డిఎంహెచ్ఓ కుటుంబంతో సహా,డాక్టర్లు,వంద మంది సిబ్బందితో జన్మదిన వేడుకలు జరుపుకోవడం వాస్తవమని అదే విధంగా హాల్‌లో సౌండ్ బాక్స్‌లు పెట్టుకొని ది లెజెండ్ పాటలతో ఈలలు అరుపులతో జన్మదిన వేడుకలు జరుపుకున్నారని మెయిన్ డోర్ తలుపులు తెరిచి మిగత రూమ్‌లు అన్నింటికి తలుపులు వేసి రోగులను పట్టించుకోకుండా జన్మదిన వేడుకలను జరుపుకున్నారని అంతే కాకుండా సిబ్బంది అందరికి బిర్యానిని పెట్టడం జరిగిందని తెలిపారు.ఏదిఏమైన ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ విధంగా జన్మదిన వేడుకలు జరుపుకోవడం సరికాదని ఆర్‌డిఓ నరసింహారావు తెలిపారు.ఇటి నివేదికను కలెక్టర్ నిమిత్తం పంపించామని తెలిపారు.

# తొర్రూరు వార్త

## క్రీఢలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

నర్సింహులపేట, మార్చి 8, ప్రభాతవార్త



క్రీఢలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ప్రభుత్వ విప్,స్దానిక ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని రాజీవ్‌యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి వరంగల్,నల్లగొండ,ఖమ్మం జిల్లాల కబడ్డీ టోర్నమెంట్ ఆటలను ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ....పల్లె ప్రాంతంలో కనుమరుగైపోతున్న క్రీడలను గుర్తుచేసి ఆటల పోటీలను ఏర్పాటు చేయడం పట్ల క్రీడా నిర్వహాకులను అభినందించారు.క్రీడల్లో రాణించిన క్రీడాకారులను తెలంగాణ ప్రభుత్వం గుర్తింపు ఇస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో రాజీవ్‌యూత్ అసోసియేషన్ అధ్యక్షులు దోమల యాదగిరి,కాంగ్రేస్ మండల పార్టీ అధ్యక్షులు రమేష్,జిల్లా పార్టీ నాయకులు బొబ్బ సోమిరెడ్డి, రవీందర్‌రెడ్డి,అలవాల శ్రీనివాస్,రజినికాంత్‌రెడ్డి,మైనార్టీ సంఘం నాయకులు ఏకె ఖాన్,ఎస్టీసెల్ అధ్యక్షులు దస్రు నాయక్,బిసి సంఘం మండల అధ్యక్షులు వెంకన్న,సభ్యులు గౌని యాదగిరి,పొన్నం శ్రీకాంత్,పెద్దమల్ల యాకయ్య,ఎండి మున్వర్,రేఖ అనీల్,వెంక టేష్,జైఎ ాల్‌రెడ్డి,కృష్ణ,మల్లయ్య,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## వైభవోపేతంగా శివపార్వతుల కళ్యాణం

నర్సింహులపేట, మార్చి 8, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర ప్రసన్నాంజనేయస్వామి 18వ వార్షిక బ్రహోత్సవాల్లో బాగంగా శుక్రవారం శివపార్వతుల కళ్యాణం కమనీయంగా సాగింది.శుక్రవారం తెల్లవారు ఝూమునుండే అభిషేకాలు,అర్చనలు,ప్రత్యేక పూజలతో భక్తులు బారులుతీరారు.108 కలశాలు,35 రకాల సుగంధ ద్రవ్యాలతో మహారుద్రాభిషేకం,చండి హోమం,పూర్ణహూతి నిర్వహించారు.సాయిత్రం 8గంటల నుండి మేళతాళాలతో సాధరణంగా శిపపార్వతుల ఉత్సవ విగ్రహాల దాతలె ఎడ్ల మంజులమల్లారెడ్డి,న్యాలకొండ మన్విత రాహుల్‌రెడ్డి,గూడురు పద్మ,కనకం అమ్మవారిని,స్వామివారిని తీసుకొచ్చారు.తదనంతరం వేధపండితులు కోలుకొండ వెంకన్న ఆధ్వర్యంలో మంత్రోచ్చారణలు,భక్తుల శిపపార్వతుల నామస్మరణల మధ్య కళ్యాణం నిర్వహించారు.అనంతరం శాశ్వత కళ్యాణ



దాతలు పట్టువస్త్రాలు,తీర్ధ ప్రసాదాలు అందచేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన నిర్వాహాకులు అన్నావజ్జల సూర్మప్రకాష్ శర్మ,ప్రధాన అర్చకులు దేవేంద్ర శర్మ,దాతలు ఇట్టి నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతిలో మహిళలకు ఉన్నత స్ధానం

మహాబూబాబాద్, మార్చి 8, ప్రభాతవార్త



భారతీయ సంస్కృతిలో మహిళలకు ఉన్న స్ధానం గొప్పదని దళితహిందూ పరిషత్ కార్యనిర్వాక్ గొర్రె చిట్టిబాబు అన్నారు.మహాశివరాత్రి పర్వధినం సందర్భంగా విశ్వహిందు పరిషత్,సనాతన మహిళా శక్తి ఆధ్వర్యంలో స్ధానిక హనుమంతుని గడ్డ అంబేడ్కర్ భవనంలో గర్భిణీలకు సాముహిక సీమంతం సాంప్రదాయ పద్దతిలో ఘనంగా నిర్వహించి,మహిళలకు నూతన వస్త్రాలు,పూలు,పండ్లు,పసుపు కుంకుమలు అందచేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ఎక్కడ స్త్రీ పూజింపబడుతుందో అకుటుంబం,అదేశం అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తుందన్నారు.సనాతన ధర్మం,స ంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణకు మహిళలంతా కృషిచేయ ాలని ్నారు.డిఎచ్‌పి జిల్లా కార్యదర్శి లింగంపల్లి సుగుణ మాట్లాడుతూ...గర్భిణీ స్త్రీలు ఆధ్యాత్మిక చింతన,భక్తి భావం అలవర్చుకోవాల సూచించారు.ఈ కార్యక్రమంలో డిఎచ్‌పి జిల్లా అధ్యక్షురాలు ఇరుకుల లక్ష్మి,సనాతన మహిళాశక్తి అధ్యక్షురాలు కుక్కెముడి సాయిలమ్మ,ఉపాద్యక్షురాలు ఉదయమ్మ,వార్డు కౌనినలర్ అర్షిక,అంగన్‌వాడీ టీచర్లు నెమ్మది భారతి,ఉమావతి,నిమ్మల శిరీష,సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామివారి కళ్యాణం

ఇనుగుర్తి, మార్చి 8, ప్రభాతవార్త



మండల కేంద్రంలో ఉన్న కాకతీయుల కాలంనాటి రామలింగేశ్వర శివాలయంలో మహాశివరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభోవంగా నిర్వహించారు.మండల ప్రజలే కాక చుట్టు పక్కల గ్రామాల ప్రజలు శివయ్యను దర్శించుకుని అభిషేకాలు నిర్వహించారు.సాయిత్రం శివకళ్యాణం నిర్వహించి తలంబ్రాలను భక్తులకు పంపిణీ చేసి,తీర్ధ ప్రసాదాలను అందచేశారు.ఈ కారనక్రెమంలో అర్చకులు,శైవ భక్తులు,గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీకి,చైర్మన్ పదవులకు రాజీనామా చేయాలి

తొర్రూరు,మార్చి 08,ప్రభాతవార్త

తొర్రూరు మున్సిపాలిటీ చైర్మన్ రామచంద్రయ్యతో పాటు వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి,కౌన్సిలర్లు దొంగరి రేవతి శంకర్,బిజ్జాల మాధవి అనిల్‌లు తక్షణమే తమ పదవులకు,పార్టీ రాజీనామా చేయాలని జడ్పిటీసీ మంగళపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.శుక్రవారం మాజీ మంత్రి దయాకర్‌రావు ఆదేశాల మేరకు మున్సిపాలిటీలోని 6వ వార్డులో బిఆర్‌ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బిక్షతో బిఆర్‌ఎస్ బిఫాంతో కారు గుర్తుపై గెలిచిన మీకు నైతికత ఉన్న ఆయా పదవుల్లో కొనసాగే అర్హత లేదని విమర్శించారు.ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తూ సాధారణ కార్యకర్తగా ఉంటూ సైకిల్‌పై పాఠశాలకెల్లే నీకు కౌన్సిలర్ పదవి ఇచ్చి గెలిపించి తొర్రూరు మున్సిపాలిటీకి చైర్మన్ చేస్తే అంబేద్కర్ నగర వాసులను,మోసం చేసి అమ్ముడుపోయావని అన్నారు.మీ పదవులకు ఎలాంటి ప్రమాదం లేకున్న పార్టీ నాయకత్వాన్ని మోసం చేసిన మీకు రానున్న రోజుల్లో ప్రజలు రాజకీయ సమాధి చేస్తారని అన్నారు.మున్సిపాలిటీలు మీరు చేసిన అక్రమాలు,దందాలు బయటపడుతాయని కేవలం పదవులు కాపాడుకోవడానికే అధికార పార్టీలో చేరారు అని విమర్శించారు.మున్సిపాలిటీలో మాజీ మంత్రి కోట్ల రూపాయిల అభివృద్ధి పనులు మంజూరు చేయించారని ఆ పనులు వివిధ దశల్లో అసంపూర్తిగా మిగిలి ఉన్నాయని అవి పూర్తి అయ్యేవరకు ఆయా వార్డుల ప్రజలు అధికార పార్టీపై పోరాటం చేయాలని జడ్పిటీసి పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదిప్ రెడ్డి,పట్టణ ఉపాధ్యక్షులు రాయిశెట్టి ఉపేందర్,కుర్ర శ్రీనివాస్ గౌడ్,జైసింగ్ నాయక్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మహాబూబాబాద్, మార్చి 8, ప్రభాతవార్త

మహిళలు అన్ని రంగాల్లో రాణించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని జిల్లా న్యాయసేవాధికారి సంస్థ,సీనియర్ సివిల్ జడ్జి సురేష్ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని ముత్యాలమ్మగుడి బాలికల ఆశ్రమ పాఠశాల,సఖి,భరోసా సెంటర్లలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....మారుతున్న సాంకేతికకు అనుగుణంగా విద్యార్ధినీలు విద్యను నేర్చుకోవాలని సూచించారు.మహిళలకు విద్య దేశానికి ఎంతో తోడ్పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు మొగలయ్య,సఖి కేంద్రం అడ్మిన్ శ్రావణి,లీగల్ అడ్వైజర్ ఉషా,భరోసా లీగల్ అడ్వైజర్ హాసిని,మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# శివపార్వతుల దర్శనం కోసం పోటెత్తిన భక్తులు

## నాయకపల్లిలో ఘనంగా శివరాత్రి వేడుకలు

గూడూరు, మార్చి 8, ప్రభాతవార్త



మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గూడూరులోని సనాతన శివాలయం శుక్రవారం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. ఆరోజు తెల్లవారుజాము నుండే భక్తుల తాకిడి మొదలైంది. పవిత్రస్నానాలాచరించిన భక్తులు పిల్లాపాపలతో ఆలయానికి చేరుకొని శివపార్వతుల దర్శనం కోసం బారులు తీరారు. భక్తుల రద్దీని నియంత్రించేందుకు ఆలయ కమిటి ఆధ్వర్యంలో ముందుగానే అవసరమైన ఏర్పాట్లు చేసారు. క్యూలైన్ల ద్వారా భక్తులు ఆలయంలోకి ప్రవేశించి ముందుగా విగ్రహాల రూపంలో ఉన్న పార్వతీపరమేశ్వరులను దర్శించుకొని ఆ తర్వాత మరో గర్భగుడిలో ఉన్న శివలింగాన్ని దర్శించుకొని మొక్కుకున్నారు. పూలుపత్రాలతో పూజించి అభిషేకాలు జరిపారు. మరోవైపు ఆలయ ప్రాంగణంలోని యాగశాలలో



అర్చకుల బృందం ఆధ్వర్యంలో గణపతి, రుద్రహోమాలు నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా మూడు రోజులుగా కొనసాగుతున్న ఉత్సవాలతో శివాలయ ప్రాంగణం వేదమంత్ర ఘోషతో మారుమోగింది. వేడుకల నిర్వహణకు కొంతమంది భక్తులు తమ ఆర్థిక తోడ్పాటును అందించగా మరో భక్తుడు అక్షిత్‌రెండి రూ.55వేల విలువగల బంగారు అభరణాలను అందజేసినట్లు కమిటి ప్రతినిధులు తెలిపారు. ఇదిలా ఉండగా మండలంలోని నాయకపల్లి గ్రామంలో కూడా అక్కడి శివస్వాముల ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో మహాశివరాత్రి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు గ్రామంలోని రామాలయంలో ఆరోజు ఉదయం నుండే పూజలు నిర్వహించి గ్రామంలో గ్రామసంకీర్తన చేపట్టారు. భక్తుల కోలాటాలు, నృత్యాలతో ఊరేగింపు నిర్వహించి రాత్రి 9 గంటలకు కళ్యాణోత్సవం నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని అయోధ్యాపురం గ్రామంలో కూడా శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## గిరిజన మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

కొత్తగూడ మార్చి 8 ప్రభాతవార్త

బాలికలు విద్య పైన దృష్టి పెట్టి భవిషత్తుకు బంగారు బాట వేసుకోవాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి చాగంటి ప్రభాకర్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండలంలోని వేలుబెల్లి శివారు పోలారం గ్రామ బాలికల కస్తూర్బా పాఠశాలలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులకు, నాన్ టీచింగ్ స్టాఫ్, ఫోర్త్ క్లాస్ సిబ్బంది ని పూలమాలలు, శాల్వాలతో ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ విద్య ద్వారానే మహిళా సాధికారత సాదిస్తారని, మహిళా యొక్క త్యాగాలకు సృష్టిలో ఎంతటి విలువ అయినా వాటితో కూడా పోల్చలేమని అన్నారు. ఈ



కార్యక్రమంలో మద్దెల వీరస్వామి, గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారి కుంజ విజయ, కె విజయలక్ష్మి, కె రాధిక, కె శ్రీనివాస్ , వి సాయిలు, పాఠశాల ఉపాధ్యాయ బృందంతో పాటు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## లక్ష్మీప్రసాద్‌ను విధుల్లోకి తీసుకోవాలి

కొత్తగూడ మార్చి 8 ప్రభాతవార్త

మహబూబాబాద్ గిరిజన సంక్షేమ డిడి కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న లక్ష్మీప్రసాద్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలనిఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి డిమాండ్ చేశారు. పందొమ్మిది నెలల క్రితం ఆయనను సస్పెండ్ చేసి నేటికి తిరిగి విధుల్లోకి తీసుకోకుండా తాత్సరం చేస్తూ అధికారులు దాగుడు మూతలు ఆడుతున్నారు. సదురు ఉద్యోగి జీవితంతో ఆటలు ఆడుతుండటం విచారకమని అన్నారు. గిరిజన సంక్షేమ అధికారులు జరిగిన తప్పిదంను తొక్కి పెట్టి ఫైల్ ప్రాసెస్ చేయకుండా బాదితుడి కుటుంబ పోషణ గడుపకుండా చేస్తున్నారని. ఈ అధికారుల పై జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టి లక్ష్మీప్రసాద్ ను విధుల్లోకి తీసుకుంటూ గిరిజన కార్యాలయం ను ప్రక్షాలన చేసి కార్యాలయంలో నిర్లక్ష్యం వహిస్తున్న ఉన్నత స్థాయి అధికారి నుంచి కింది స్థాయి అధికారులను సరెండర్ చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కుంజ నర్సింగారావ ు, సిద్దబోయిన లక్ష్మీనారాయణ, అల్లెం జంపయ్య, ప్ర మునేష్ పాల్గొన్నారు.

## సడలమ్మ పెద్దవేల్పు జాతర కమిటీ ఎన్నిక

కొత్తగూడ మార్చి 8 ప్రభాతవార్త



మండలంలోని వేలుబెల్లి గ్రామ పంచాయితీలో శ్రీశ్రీశ్రీ పమిడి పడగ సడలమ్మ పెద్దవేల్పు జాతర నిర్వహణ కమిటీ ఎన్నిక శుక్రవారం మండల కేంద్రంలో జరిగింది. ఏప్రిల్ 24, 25, 26 తేదీలలో జరగబోయే జాతర నిర్వహించడం కోసం మండల అధ్యక్షులు గా కొత్తగూడ మాజీ సర్పంచ్ భూపతి తిరుపతి, ప్రధాన కార్యదర్శి గా మంకిడి లక్ష్మిపతి, ఉపాధ్యాక్షులు గా ఆగబోయిన రవి, కోశాదికారిగా మంకిడి సతీష్, కార్యదర్శి గా ఐలబోయిన సతీష్, ప్రచార కార్యదర్శులు గా జబ్బ రామారావు, ఈక అశోక్ లను ఎన్నుకున్నారు. కమిటీ ఎన్నిక అతిధులుగా తలపతులు ధనసరి సారయ్య, జంపయ్య, వడ్డే దారం సమ్మయ్య, ఐలబోయిన లక్ష్మయ్య, లక్ష్మీ ప్రసాద్ లు ఉన్నారు.

## శివకోటేశ్వరాలయంలో మాజీ ఎఎంసి చైర్మన్

కేసముద్రం, మార్చి 8, ప్రభాతవార్త

మండలంలోని కాకతీయుల కాలం నాటి ప్రతిష్టాత్మకమై పురాతన శివకోటేశ్వరాలయాన్ని కేసముద్రం మాజీ మార్కెట్ చైర్మన్ మర్రి నారాయణరావు శుక్రవారం సందర్శించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివపార్వతులను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నారాయణరావును శాలువాతో సత్కరించి మెమెంటో బహుకరించారు.



## క్రీడా పాఠశాలలో ప్రవేశానికి ధరఖాస్తుల ఆహ్వానం

కొత్తగూడ, మార్చి 8, ప్రభాతవార్త

వచ్చే విద్యా సంవత్సరానికి కొత్తగూడలోని మోడల్ క్రీడా పాఠశాలలో ప్రవేశాల కోసం ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు హెచ్ఎం తోలెం దేవదాసు ప్రకటించారు. ఈ పాఠశాలలో 5 నుండి 10 తరగతుల వరకు ఖాళీగా ఉన్న సీట్లలో ప్రవేశం కొరకు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. అలాగే వాటర్ స్పోర్ట్స్ స్కూల్ బోయినపల్లి లో 5వ తరగతిలో ప్రవేశం కొరకు కూడా ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నారని. రాష్ట్రంలోని అందరు గిరిజన విద్యార్థులు ధరఖాస్తులకు అర్హులని తెలిపారు. పూర్తిచేసిన దరఖాస్తులను క్రీడా పాఠశాల కొత్తగూడ లేదా మానుకోట డిడి కార్యాలయంలో అందజేయాలన్నారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## హనుమాన్ గుడికి మైకెసెట్ అందజేత

గూడూరు, మార్చి 8, ప్రభాతవార్త



మండలంలోని ఊట్ల గ్రామంలోని హనుమాన్ దేవాలయానికి విశ్వహిందూపరిషత్ మండలశాఖ ఆధ్వర్యంలో మైక్‌సెట్ అందజేసారు. ఈమేరకు విశ్వహిందూపరిషత్ ప్రతినిధులు శుక్రవారం ఊట్ల గ్రామానికి వెళ్లి హనుమాన్ దేవాలయాన్ని సందర్శించారు. స్వామికి పూజలు జరిపి అనంతరం ఆలయ నిర్వాహకులకు మైక్‌సెట్‌ను అందజేసారు. ఈ కార్యక్రమంలో మైక్‌సెట్ దాత ఏపూరు శ్యాంసుందర్‌రెడ్డి, విశ్వహిందూపరిషత్ జిల్లా, మండల భాధ్యులు మేర్గు నరేష్, శ్రీనివాస్, భాస్కర్, సందీప్, సంపత్, భరత్, ఉపేంద్రచారి, రాజు పాల్గొన్నారు.

## మానుకోట ఎంపి టికెట్ ఆదివాసీలకే ఇవ్వాలి

గంగారం, మార్చి 8, ప్రభాతవార్త



మానుకోట పార్లమెంట్ స్థానానికి రాజకీయ పార్టీలన్నీ ఆదివాసీలకే టెకెట్లు కెటాయించాలని కెయు ప్రొఫెసర్, ఆదివాసి సంఘాల జెఎసి నేత ఈసం నారాయణ డిమాండ్ చేసారు. ఈమేరకు శుక్రవారం గంగారంలోని గంగమ్మతల్లి ఆలయంలో ఆదివాసీ జెఎసి ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను ప్రదర్శించారు. తమ కోరిక నెరవేర్చాలని గంగమ్మతల్లికి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఈసం నారాయణ మాట్లాడుతూ మాఓటు మాకే...మా సీటు మాకే అన్న నినాదంతో ఆదివాసీలు ఒక్కతాటిపై ఉన్నారని, ఆదివాసీలకు రాజ్యాధికారం దక్కకుండా చేసే రాజకీయ పార్టీల కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. పార్లమెంటులో ఆదివాసీలు ప్రతినిధుల గళం వినిపించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మూడిగ రాంచందర్, బూర్క యాదగిరి, పర్షిక వీరస్వామి, మాజీ ఎంపిటిసి సమ్మక్క, భరత్, మల్లయ్య పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

గూడూరు, మార్చి 8, ప్రభాతవార్త

గూడూరు ఎస్సీకాలనీకి చెందిన కురింద మల్లయ్య ఇటీవల మృతి చెందగా స్థానిక విశ్రాంత ఉపాధ్యాయుడు నాయిని వెంకటేశ్వర్లు తన బృందంతో శుక్రవారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా దశదినకర్మల కొరకు తనవంతుగా కుటుంబ సభ్యులకు క్వింటా బియ్యం సాయంగా అందజేసారు. ఈ కార్యక్రమంలో చీదురు వెంకన్న, నాగెల్లి వెంకన్న, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారి సన్నిధిలో ప్రముఖుల పూజలు

కాళేశ్వరం, మార్చి 8, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి సన్నిధానంలో మహాశివరాత్రి మహోత్సవాల సందర్భంగా విఐపిల తాకిడి ఎక్కువగానే ఉందని చెప్పవచ్చు. శుక్రవారం ఉదయం నుండి భక్తుల రద్దీతో ఆలయం కిటకిటలాడింది. స్వామివారికి అభిషేకాలు సర్వదర్శనాలు చేసుకునే భక్తులకు ఆలయ అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేవారని చెప్పవచ్చు.

**-పర్వదినాన విఐపిల తాకిడి..**

శివరాత్రి సందర్భంగా సామాన్య భక్తులతో పాటు విఐపిల తాకిడి కూడా ఎక్కువగానే ఉందని చెప్పాలి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామివారికి అభిషేకం, అమ్మవారి ఆలయంలో అర్చకులు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలతో పాటు చిత్రపటం అందజేశారు.

**-గడ్డం బ్రదర్స్ పూజలు..**

శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామివారి ఆలయంలో చెన్నూర్, బెల్లంపల్లి ఎమ్మెల్యేలు అయినటువంటి గడ్డం బ్రదర్స్ వివేక్ వెంకటస్వామి, వినోద్ వెంకటస్వాములు కుటుంబసమేతంగా విచ్చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు



నిర్వహించి, అమ్మవారి ఆలయంలో అర్చకులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలను అందజేశారు. వారివెంట పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ ఆశీస్తున్న గడ్డం వంశీకృష్ణ ఉన్నారు.

**-మహారాష్ట్ర సిరోంచ తాలుకా డిఎస్‌పి పూజలు**

పక్క రాష్ట్రమైన మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా సిరోంచ తాలుకా డిఎస్పిఇ శుక్రవారం ముక్తీశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆలయంలో అర్చకులు, వేదపండితులు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలతో పాటు చిత్రపటం అందజేశారు.

# కళ్యాణం..కమనీయం..

**-స్వామి వారికి పట్టు వస్త్రాలు తాలంబ్రాలు సమర్పించిన మంత్రి శ్రీధర్‌బాబు**

**-ముక్తీశ్వర-శుభానంద కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న మంత్రి**

కాళేశ్వరం, మార్చి 8, ప్రభాతవార్త





జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామివారి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పటుటన వస్త్రాలు, తాలంబ్రాలను సమర్పించారు. ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి ఊరేగింపుగా, మంగళవాయిద్యాల నడుమ పట్టు వస్త్రాలు, తాలంబ్రాలను కళ్యాణ వేడుక వద్దకు తీసుకొచ్చారు. అనంతరం ముక్తీశ్వర-శుభానంద దేవీల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. వేద పండితులు కళ్యాణ వేడుకను కన్నుల పండువగ జరిపించగ ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున హాజరై మంత్రముగ్ధులైనారు.

# అధ్వానంగా మారిన ఐటిడిప పాఠశాలలు...?

**-లక్షలాది రూపాయలు కొల్లగొడుతున్న దుబారా పనులు**

**-పిల్లల చదువుల ప్రగతి కుంటుపడే**

**-విద్యాబోధన ప్రగతి లేదని ఆరోపణ**

**-ఇంటెలిజెన్స్ అధికారుల పరిశీలనలో వెల్లడైన విషయాలు**

**-స్క్రీనింగ్ ప్రారంబించిన కొత్త ప్రాజెక్టు ఆఫీసర్**

**మేడారం, ప్రభాతవార్త :**

ఏజెన్సీ గ్రామాలలో పనిచేస్తున్న ఐటిడిఏ ఆశ్రమ పాఠశాలలు ఆధ్వానంగా మారాయనే విమర్శలు వస్తున్నాయి. పాఠశాలల నిర్వహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడం కారణం, వీటిని తనిఖీ చేసే,గాడిలో పెట్టే ఉన్నతాధికారులు దారి తప్పారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. విద్యార్థులు బయటకు వెళ్ళకుండా గేట్లను తొలగించి వాటి స్థానాల్లో కొత్త గేట్లను నిర్మిస్తున్నారు. ఈ గేట్ల వద్ద ఇద్దరు సెక్యూరిటీ సిబ్బంది, వీళ్లకు నెల నెల జీతాలు చెల్లించడం వంటి వాటికి ట్రైబల్ కమీషనర్ నుంచి నిధుల విడుదలకు అవినీతికి పురుడు పోసిందని ఆరోపణలు ఉన్నాయి. ఈ గేట్ల నిర్మాణాలకు ఒక్కొక్క పాఠశాలకు గేటుకు లక్షలాది రూపాయలు గదుల నిర్మాణానికి మరో రూ.10లక్షలు గేటు నిర్మాణానికి మరో రూ.2లక్షలు తలుపులకు ఎన్ని దుబార పనులుగా చేస్తున్నారు. ఈ విధంగా 9 ఆశ్రమ పాఠశాలల్లో పనులు పూర్తి కావచ్చాయి. సుమారు రూ.కోటి ప్రజాధనం దుర్వినియోగానికి ఆధ్యం జరిగిందని, పాఠశాలల పిల్లల చదువులు, ప్రగతి పరీక్షలు కుంటు పడ్డాయి. మెరుగైన విద్యాబోధన సన్నగిల్లింది. ఈ పాఠశాలలపై తనిఖీ చేసి గాడిలో పెట్టే ఇద్దరు విద్యావిభాగం ఉన్నతాధికారులు మేసే వాళ్ళే కానీ, కోసే వాళ్ళు కాదనే చందంగా వ్యవహరిస్తున్నారు. వీళ్ళిద్దరూ కొట్లాడుకుంటూ పాఠశాలలు సందర్శించడం మానేశారు. ఏకీఘనపురం, ఏటూరునాగారం, చుంచుపల్లి, మేడారం, బయ్యక్కపేట, కాల్వపల్లి, పోచాపురం, కన్నాయిగూడెం, గోవిందరావుపేట, బూర్గుపేట ఆశ్రమ పాఠశాలల వార్డెన్‌ల ఇష్టమే ఇష్టం సాగుతుంది. తాడ్వాయిలోని బాలికల కళాశాల నిర్వహణ ఇదే విధంగా మారిందంటున్నారు. ఓ ముగ్గురు అధికారులు దీర్ఘకాలంగా బదిలీ





అయినప్పటికి ట్రైబల్ కమీషనర్‌తో కుమ్మక్కై రిలీవ్ కాకుండా మకాం వేసి ఉన్నారు. రెండు రోజుల క్రితం ఇంటెలిజెన్స్ విభాగానికి ఇద్దరు ఉన్నతాధికారులు ఐటిడిఏను సందర్శించిన క్రమంలో పై విషయాలు నోటీసులోకి వచ్చినట్లు తెలిసింది. ఈ ఫైల్ సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి వెలినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా గాడి తప్పిన ఐటిడిఏ భరతం పడుతున్నట్లు తెలిసింది. ఇటీవల వీటిలో పీవోఓలను మార్చినట్లు ఈ క్రమంలోనే పలు జిల్లాల్లో కొత్త ప్రాజెక్టు అధికారులు వచ్చారు. ఏటూరునాగారం ఐటిడిఏ కొత్త పీవో చిత్రమిశ్రా, ఏజెన్సీ మండలాల్లోని పలు ఆశ్రమ స్కూల్‌లను సందర్శిస్తున్నారు. స్క్రీనింగ్ చేయడం నడుస్తుంది. ఒక్కొక్క పాఠశాలలో వంట గదులను చూస్తే వాడిపోయిన కూరగాయలు, దుమ్ముపట్టిన గద్దులు, ఇదేమిటని పీవో ప్రశ్నిస్తే వార్డెన్‌లు నీళ్ళు నమలడం వంటివి వెలుగులోకి వస్తున్నాయి. అంతేకాకుండా ఐటిడిఏలో ఇంజనీరింగ్ విభాగంలో ఓ మహిళా ఉన్నతాధికారి పనిచేస్తున్నారు. గ్రామాల్లో చేపట్టిన పనుల్లో భారీ వసూళ్ళకు దిగిన విషయం కూడా ఇంటెలిజెన్స్ అధికారుల దృష్టికి వెళ్ళినట్లు తెలిసింది. ఏ పనికి అద్దం పట్టే పనులు వెలుగు చూస్తున్నాయి. ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రతినిధి దుగ్గి చిరంజీవి విలేకర్లతో మాట్లాడుతూ .. ఈ వ్యవహారం అంతా బాగుపడాలంటే ఐటిడిఏ ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఉచిత వాహనాలను వికలాంగులకు అందించిన ఎమ్మెల్యే

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



పాలకుర్తి మండలకేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ వారి ఉచిత సహాయ ఉపకరణాలు, ఆర్థిక పునరావాసం పథకం పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి హాజరై లబ్ధిదారులకు స్కూటీలు, ఆర్థికసాయం చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జడ్పీటీసీ పుస్కురి శ్రీనివాసరావు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.మదర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామిగౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవ రావు, టీపీసీసీ మాజీ కార్యవర్గ సభ్యులు గంగు కృష్ణమూర్తి, ముఖ్య నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# సమాజంలో మహిళల పాత్ర ఎంతో ప్రాధాన్యమైనది

**-మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే నాయిని**

ప్రభాతవార్త- బాలసముద్రం:

తల్లిగా, తోబుట్టువులా, భార్యగా, బిడ్డగా మహిళలు మనకు అండ దండగా ఉంటూ, సమాజంలో వివిధ రంగాల్లో సేవలు అందిస్తూ తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తున్న మహిళల పాత్ర ఎంతో ప్రాధాన్య మైనదని మంత్రి కొండా సురేఖ, వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఐఎన్‌టియుసీ ఎంజీఎం వారు అకాడమిక్ హాల్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి కొండా సురేఖ, వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డితో వారి సతీమణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శాసన సభ్యులు మాట్లాడుతూ మహిళలందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



# మాజీ ఎంపి ప్రొ.సీతారాంనాయక్ ఇంటికి కేంద్రమంత్రి

మొదటి పేజీ తరువాయి :

మంత్రి జీ.కిషన్‌రెడ్డి మాజీ ఎంపి, బిఆర్ఎస్ సీనియర్ నేత ప్రొ.సీతారాంనాయక్ నివాసానికి హన్మకొండలో శుక్రవారం ఓరుగల్లు బిజెపి నేతలతో కలిసి వెళ్లారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మాజీ ఎంపి ప్రొఫెసర్ సీతారాంనాయక్ తమ ఇంటికి వచ్చిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలంగాణ ఉద్యమంలో మొదటి నుండి కేసిఆర్ వెంట నడిచిన వీళ్ల బిఆర్ఎస్ పార్టీలో తగు న్యాయం జరగలేదని తాము భావిస్తున్నామని బిజెపి పార్టీలోకి రావాలని సాదరంగా ఆహ్వానించారు. గత కొంత కాలంగా మాజీ సీఎం కేసిఆర్‌పై ప్రొఫెసర్ సీతారాంనాయక్ గుర్రు మీద ఉన్న విషయం విధీతమే. అసెంబ్లీ ఎన్నికల ముందే సీతారాంనాయక్ పార్టీ మారుతారన్న ప్రచారం బాహాటంగానే జరిగింది.కాగా అనూహ్యంగా రాష్ట్రంలో బిఆర్ఎస్ రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోవడం, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో గులాభి పార్టీలో నేతలంతా అధికార పార్టీ కాంగ్రెస్, కమలం పార్టీల వైపు ఆకర్షితులవుతున్న విషయం తెలిసిందే. ఇటీవలే చాలా మంది ఓదరుగల్లు ఉమ్మడి జిల్లాలో కారు దిగి హస్తం పార్టీలో చేరడం బిఆర్ఎస్‌కు మింగుడు పడటం లేదు. గులాభి పార్టీకి షాకుల మీద షాకులు తగులుతున్న



నేపథ్యంలో త్వరలో జరుగనున్న లోక్‌సభ ఎన్నికల ముందు సీనియర్ బీఆర్ఎస్ నేతల మాజీ ఎంపి ప్రొఫెసర్ సీతారాంనాయక్ బిజెపిలో చేరడం లాంచనమే అన్న ప్రచారం శుక్రవారం చర్చ జోరందుకోవడంతో మరికొందరు బిఆర్ఎస్ ముఖ్య నేతలు హస్తం తీర్థం పుచ్చుకోనున్నట్లు తెలుస్తుంది. ఏదేమైనా ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో గులాభి పార్టీకి గడ్డుకాలమే అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఎంజీఎం ఆస్పత్రి అభివృద్ధికి చర్యలు

## రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ

వరంగల్ ప్రభాతవార్త :

ఎంజీఎం ఆస్పత్రి అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర అటవీ దేవాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ తెలిపారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐఎన్‌టీయుసీ ఆధ్వర్యంలో ఎంజీఎం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకలకు మంత్రి సురేఖ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డితో కలిసి మంత్రి సురేఖ నూతనంగా నియామకమైన నర్సులకు క్యాప్పింగ్ బ్యాడ్జీలను అందించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మాతృమూర్తుల తరువాత అంతటి గొప్ప స్థానం వైద్యసిబ్బందికి దక్కుతుందని, పేషెంట్ల బాగోగులు చూసేది నర్సులేనని, అందుకే ఇటీవల ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొట్టమొదటగా ఉద్యోగ నియామక పత్రాలు స్టాఫ్ నర్సులకు అందచేసిన అనంతరం మిగతా ఉద్యోగులకు అందచేసే ప్రక్రియ



కొనసాగించబడుతుందన్నారు. ఎంజీఎం ఆస్పత్రిలో నాల్గవ తరగతి ఉద్యోగులు రోగులకు అందించే సేవలు మరువలేనివని ప్రభుత్వం వారి సేవలను తప్పక గుర్తిస్తుందన్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేసే దిశలో ప్రభుత్వం ముందుకు వెళ్లుతున్నదని, గత ప్రభుత్వ తీరువల్ల చాలామంది ఉద్యోగులు ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తన దృష్టికి వచ్చిందని, ఈ విషయాన్ని వైద్య శాఖ మంత్రివర్యులు దృష్టికి తీసుకెళ్లగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఎంజీఎం అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి త్వరలో సమీక్షిస్తామని తెలిపారు. రోగులకు మెరుగైన వసతుల కల్పనకు కృషి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. అనంతరం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రాణాలను లెక్కచేయక వైద్యరంగంలో రోగులకు సేవలు అందిస్తు వృత్తికి గౌరవాన్ని తెస్తున్న నర్సుల సేవలు ప్రశంసనీయమని అన్నారు. మహిళలు చదువు, ఉద్యోగం, రాజకీయం, సామాజిక రంగాలలో రాణించాలని ఆయన కోరారు. ఎంజీఎం అభివృద్ధికి కృషిచేస్తామని అన్నారు. అనంతరం మంత్రి నరుసలతో కలిసి కేక్ కట్‌చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంజీఎం పర్యవేక్షకులు డాక్టర్ చంద్రశేఖర్, వైద్య ఆరోగ్యశాఖ మాజీ సంచాలకులు డాక్టర్ సాంబశివరావు, ఆర్‌ఎంఓలు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మురళి, ఐఎన్‌టీయుసీ అధ్యక్షులు కార్తిక్, జనరల్ సెక్రటరీ, ఉపాధ్యక్షురాలు సల్మా, శ్రీపి సాజిని, సుప్రియ, ఉపాధ్యక్షులు సుదర్శన్‌గౌడ్, ప్రసాద్, సీడబ్ల్యుసీ సభ్యురాలు అనితారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి రాంనగర్‌లోని క్యాంప్ కార్యాలయంలో ఎస్సీ కార్పోరేషన్ ద్వారా ఎకనామిక్ సపోర్ట్ స్కీం కింద రూ.5లక్షల మేర చెక్కులను మంత్రి కొండా సురేఖ పదిమంది లబ్ధిదారులకు అందచేశారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ కార్పోరేషన్ అధికారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## శారదా విద్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవం

పరకాల, మార్చి 8, ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పరకాల పట్టణంలోని శారదా ఉన్నత పాఠశాలలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పాఠశాల సిబ్బంది మహిళా ఉపాధ్యాయురాళ్లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మార్క సత్యనారాయణగౌడ్ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళలను అందరు గౌరవించాలని, మహిళా అభివృద్ధితోనే కుటుంబాలు బాగుపడుతాయని చెప్పారు. మహిళలు ఆత్మరక్షణ కోసం పైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సరోజన, సృజన, నిరోషా, భార్గవి, రజిని, రజిత, శైలజ, రమణి, విద్యార్థినీలు పాల్గొన్నారు

## కేయూ డిస్టెన్స్ అండ్ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ బ్రోచర్ విడుదల

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 8 ప్రభాతవార్త :




కేయూ సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ ప్రవేశాల నోటిఫికేషన్ బ్రోచర్‌ను వీసీ ఆచార్య తాటికొండ రమేష్ విశ్వవిద్యాలయ కమిటీ హాల్‌లో దూర విద్యకేంద్ర సంచాలకులు ఆచార్య వి.రామచంద్రం, రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, డీన్ సోషల్ సైన్స్ ఆచార్య టి.మనోహర్, యుజీసీ కోఆర్డినేటర్ ఆచార్య ఆర్.మల్లికార్జునరెడ్డి, డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఆచార్య ఎన్.వాసుదేవరెడ్డి, మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్యఎం.సదానందంతో కలిసి ఆవిష్కరించారు. ఆచార్య వి.రామచంద్రం వివరాలు తెలియచేశారు. కోర్సులలో ప్రవేశాలకు ఈనెల 26వ తేదీ చివరి రోజు అని, రూ.300 అపరాధ రుసుముతో ఈనెల 30వరకు దరఖాస్తులు సమర్పించవచ్చునని రామచంద్రం వెల్లడించారు. ఫీజు కోర్సు వివరాలు, ప్రవేశ అర్హతలు మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయ దూర విద్యకేంద్ర వెబ్‌సైట్‌లో చూడవచ్చునని తెలిపారు.

## లా కళాశాల హాస్టల్ జేడీగా సురేష్

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 8 ప్రభాతవార్త :



హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న డాక్టర్ సురేష్‌ను యూనివర్శిటీలో లా హాస్టల్, పీజీ హాస్టల్ జేడీ(జాయింట్ డైరెక్టర్)గా నియమిస్తు కేయూ రిజిస్ట్రార్ ప్రొ.మల్లారెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. ఇప్పటివరకు హాస్టల్ జేడీగా పనిచేస్తున్న డాక్టర్ సుదర్శన్‌నుంచి అధికార బాధ్యతలు చేపట్టాలని రిజిష్టర్ తన ఉత్తర్వులో పేర్కొన్నారు. డాక్టర్ సురేష్ ఈ పదవిలో తదుపరి ఉత్తర్వులు వచ్చేంత వరకు పదవిలో కొనసాగుతారని ఉత్తర్వుల్లో వివరించారు. ఈసందర్భంగా డా.సురేష్ మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడుతానని ఆయన తెలిపారు.

## జాతీయ స్థాయి టెన్నిస్ పోటీలు విజయవంతం చేయాలి

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:



వరంగల్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి టెన్నిస్ పోటీలను విజయవంతంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. వరంగల్ జిల్లా టెన్నిస్ అసోసియేషన్ వరంగల్ క్లబ్ ఆధ్వర్యంలో ఆల్‌ఇండియా టెన్నిస్ అసోసియేషన్ సహకారంతో జాతీయ స్థాయి పురుషుల ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ ముగింపు వేడుకలను వరగల్ క్లబ్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ వేడుకల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మిగతా పోటీలకు ఏమాత్రం తీసిపోని విధంగా వరంగల్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి టెన్నిస్ పోటీలను విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్‌కిషోర్‌ఝా, టెన్నిస్ అసోసియేషన్ అద్యక్షుడు ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సొంత ఖర్చులతో కెనాల్‌కు మరమ్మత్తులు

పర్వతగిరి, మార్చి 8, ప్రభాతవార్త

పర్వతగిరి మండలంలోని చౌటపల్లి నుండి సోమవారం గుంటూరుపల్లి గోరుగుట్టతండా జగ్గుతండా, చెరువుముందుతండా వెళ్లే కెనాలు పుట్టుకతో పూడిపోగా ఆయా గ్రామాల రైతులు ఎమ్మెల్యే కేఆర్‌నాగరాజునికలిసి వివరించి రైతులు చెప్పగా వెంటనే స్పందించి సొంత ఖర్చులతో పెద్ద మిషన్ తెప్పించి పనులు మొదటు పెట్టాడం జరిగింది. ఈ పనులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. సుమారు 50మంది రైతులు పాల్గొని ఎమ్మెల్యే కేఆర్‌నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమవారం ఎంపిటిసి సరోజని లక్ష్మినాయక్, ఎస్టీసెల్ అద్యక్షులు భాస్కర్‌నాయక్, సోమారం గ్రామపంచాయతీ అధ్యక్షులు పంతులు నాయక్, గురుకుల తండా గ్రామ పార్టీ అధ్యక్షులు భాగ్యనాయక్, చౌటపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు గడ్డం జనార్ధన్, నాయకులు సోమల నాయక్, సుధాకర్ కుమార్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని దగ్గరుండి పనులను చేయిస్తున్నారు.



## పర్వతాల శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీమంత్రి ఎర్రబెల్లి

పర్వతగిరి, మార్చి 8, ప్రభాతవార్త



వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని పర్వతాల శివాలయంలో శివరాత్రి పండుగను పురస్కరించుకొని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, మాజీ జడ్పిటిసి మేడిశెట్టి రాములు, మాజీ సర్పంచ్ మాలతి, మాజీ ఉపసర్పంచ్ జనార్ధన్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుమార్, తదితరులు ప్రత్యేక పూజాలు నిర్వహించారు.

## వాజేడులో కర పత్రాల కలకలం

వాజేడు, మార్చి 8, ప్రభాతవార్త:

ములుగు జిల్లా, వాజేడు మండల పరిధిలోని మురుమూరు గ్రామ రహదారిపై సీపిఐ మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ పేరుతో కర పత్రాలు శుక్రవారం వెలశాయి. 114వ వార్షికోత్సవాన్ని విప్లవ ఉత్సవంతో జరుపుకుందాం, మణిపూర్ కూకి ఆదివాసీ మహిళలపై జరిగిన అవమానీయ అత్యాచారాలకు వ్యతిరేకకంగా పోరాడుదాం, కోర్పరేటి కరణ, ప్రైవేటీ కరణ, బ్రాహ్మణీయ, హిందుత్వ ఫాసిజంకు వ్యతిరేకంగా విశాల మహిళా పోరాటాలను నిర్మిద్దాం, పీడిత వర్గాల జాతుల, కులాల మతాల మహిళా మనుగడను శాసిస్తున్న నమవాద భావాజాలానికి వ్యతిరేకంగా పోరాడుదామంటూ కరపత్రాల్లో పొందు పరిచారు. మురుమూరుకు మధ్యగల రహదారిపై ఈ కరపత్రాలు కనిపించాయి. కరపత్రాల కింద కరెంటు వైర్‌తో కూడిన టార్చ్‌లైట్‌ను అమర్చడంతో ఒక్క సారిగా పోలీసులు ఉలిక్కి పడ్డారు. బాంబ్ అమర్చి ఉంటారని అనుమానించి భయభ్రాంతులకు గురై దానిని నిర్వీర్యం చేయడానికి బాంబ్ స్క్వాడ్ ద్వారా వెతకగా ఏమీ లభ్యం కాలేదని వెంకటాపురం సీఐ బండారు కుమార్ తెలిపారు. బాంబ్ స్క్వాడ్‌తో పాటు ఎస్ఐలు కె. తిరుపతిరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

